
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :06 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు గురువారం 14 మే 2026 పేజీలు :12 వెల రూ5 /-


## తెలంగాణలో....
# ఎన్డీయే కూటమి

హైదరాబాద్, మే 13:తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు కానుందా అంటే అవును అని జవాబు వస్తోంది. ఇప్పటివరకు చూస్తే అక్కడ మూడు ప్రధాన పార్టీలు రాజకీయం చేస్తూ వస్తున్నాయి. ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది. అయితే మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది. బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి. దాంతో 2028 లో జరిగే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండాను ఎగరవేయాలని బిజెపి కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్ లో కొత్త ప్రభుత్వాన్ని బీజేపీ స్థాపించిన తర్వాత నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ల్యాండ్ అయ్యారు. ఆయన తెలంగాణాకు వస్తూనే తన వ్యూహాలను అమలులో తెచ్చినట్లుగా చెబుతున్నారు. బీజేపీకి ఆంధ్రాలో ఎన్డీఏ మిత్రులుగా ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లని వారి ఇళ్లలోనే




మోడీ వచ్చి కలిశారు. వాళ్లతో చాలా సేపు చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలలో - మిగతా3లో

## హస్తం పార్టీలో
# మోడీ చిచ్చు

హైదరాబాద్, మే 13:మూడోసారి దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన తరువాత తొలిసారి హైదరాద్ పర్యటనకలో మోదీ వ్యవహరించిన తీరు తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో పెను దుమారం రేపుతోంది. హైదరాబాద్ లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మోదీ, అదే సభలో మోదీ ప్రక్కనే కూర్చున్న రేవంత్ రెడ్డితో జోకులు, నవ్వులూ చర్చనీయాంశంగా మారాయి. ఒకరినొకరు నవ్వుతూ పలుకరించుకున్న విధానం, పొలిటికల్ షెటర్లతో రేవంత్ ను మోదీ నవ్వించిన తీరు చూస్తున్నవారంతా ఆశ్చర్యపోయారు.రేవంత్ తో ప్రధాని మోదీ ఇంత సన్నిహితంగా మాట్లాడుతున్నారేంటి, ఓ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సీఎంతో ఈ పంచ్ లు, నవ్వులేంటంటూ కమలం నేతలు సైతం షాకయ్యారట. మోదీ ఏం చేసినా ఓ లెక్కుంటుంది. అంత తమాషాగా ఏదోకటి మాట్లాడే వ్యక్తి కాదు నరేంద్రమోదీ.



ఆచితూచి రాజకీయ విమర్శలు, - మిగతా3లో

## మహిళ వారోత్సవాలు
# విజయవంతంగా నిర్వహించాలి

### మంత్రి సీతక్క


హైదరాబాద్:ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఈ నెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న "మహిళా వారోత్సవాలు" రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సీతక్క సమీక్షా సమావేశం



నిర్వహించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జీవనోపాధి కార్యక్రమాలు, ఆర్థిక స్వావలంబన చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వారోత్సవాల కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. ప్రతిరోజూ భిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలను చాటిచెప్పే విధంగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. కనీసం 4 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా సంఘ సభ్యుల విజయగాథలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా సాధించిన - మిగతా3లో

# రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం...

ఢిల్లీ, మే 13 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ఈరోజు(బుధవారం) ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు



నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..**

దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల (మీఎస్పా) అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది.



## కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్
# కమిటీ సమావేశం

### శాస్త్రీయ పద్ధతిలో వేతనాల సవరణ ఉంటుంది
### ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్:మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకట్ స్వామి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యం. ప్రస్తుత జీవన వ్యయం మరియు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, శాస్త్రీయ పద్ధతిలో వేతనాల సవరణ ఉండాలని మా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ వేతన విధానాలు మరియు కేంద్ర ప్రభుత్వ నూతన లేబర్ కోడ్ ప్రభావంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాము. త్వరలోనే అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరించి, కార్మికులకు గౌరవప్రదమైన వేతనం కల్పించేలా తుది నిర్ణయం తీసుకుంటాము. కార్మికుల పక్షపాతిగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా ఇందిరమ్మ ప్రభుత్వ దృఢ సంకల్పమని వెల్లడించారు.

## ఎన్నికలపై సర్కార్
# మీన మేషాలు



హైదరాబాద్, మే 13:హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) పాలకవర్గం పదవీకాలం ముగిసి మూడు నెలలు గడిచిపోయాయి. ఫిబ్రవరి రెండో వారంతోనే బల్దియా కౌన్సిల్ గడువు తీరిపోయింది. ఈలోపు జీహెచ్ఎంసీని రాష్ట్రప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లుగా విభజించింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎం సీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా విభజించింది.మూడు కార్పొరేషన్లకూ కమిషనర్లను సైతం నియమించింది. సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు విడిపోయినప్పటికీ, మొత్తంగా చూస్తే ఆ మూడు జీహెచ్ఎంసీలో భాగమే గతంలో ఉన్న 150 డివిజన్లను, సర్కార్ ఏకంగా 300కు పెంచింది. వాటిని నిష్పత్తి విధానంలో మూడు కార్పొరేషన్లకు పంచింది. రాష్ట్ర జనాభాలో 25% జనాభా ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలోనే ఉంటుంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో సింహభాగం ఆదాయం ఇక్కడి నుంచే వస్తుంది.ఇంత ప్రతిష్ఠాత్మకమైన చోట్ల బల్దియా ఎన్నికలు ఆలస్యం కావడం విమర్శలకు తావిస్తున్నది. ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళితే ప్రతికూల ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతున్నదా? లేక ఏదైనా ప్రత్యేక వ్యూహంతోనే తాత్సారం చేస్తోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో ప్రస్తు తం డివిజన్లలో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది. వారు సామాన్యుల సమస్యలను, అభివృద్ధి పనులను గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయినప్పటికీ, రాష్ట్రప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక కనిపించడం లేదు. మూడు కార్పొరేషన్ల విస్తీర్ణం ప్రస్తుతం 2,053 చదరపు కిలోమీటర్ల మేర ఉంది. ఇంత భారీ విస్తీర్ణం ఉన్న నగరంలో ప్రజలు ఎన్నుకున్న పాలకులు (కార్పొరేటర్లు) లేకుండా అభివృద్ధి సాధ్యం కా దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి పనులు పాలకుల పర్యవేక్షణ లేక గాడితప్పాయని చెబుతున్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు తిరుగు లేని - మిగతా3లో

## బండి భగీరథ్‌ను తప్పించే
# అవసరం మాకు లేదు



### మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, మే 13: పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ా×=తో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## లాభాలు పండిస్తున్న యుద్ధం

ఇరాన్‌తో అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా, ప్రపంచవ్యాప్తంగా సామాన్యులు ఆర్థిక భారంతో సతమతమవుతుంటే, కొన్ని కంపెనీలు భారీ లాభాలు గడిస్తున్నాయి. యుద్ధం సృష్టించిన అనిశ్చితితో పాటు ఇరాన్ 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను మూసివేయడం వల్ల ప్రజల జీవన వ్యయం భారీగా పెరిగింది. దీని ప్రభావం కంపెనీలు, కుటుంబాలు, ప్రభుత్వాల బడ్జెట్‌లపై తీవ్రంగా పడింది. ఇలా ఒకవైపు అనేకమంది ఆర్థికంగా కుదేలై దివాలా అంచున నిలబడితే, మరోవైపు యుద్ధ సమయాల్లో ఎక్కువ లాభాలు పొందే వ్యాపారాలు, అస్థిరమైన ఇంధన ధరల ద్వారా లబ్ధి పొందే మరికొన్ని సంస్థలు మాత్రం రికార్డు స్థాయిలో సంపాదనను కళ్ల చూస్తున్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ఇప్పటిదాకా కనిపించిన అతిపెద్ద ఆర్థిక ప్రభావం ఇంధన ధరల పెరుగుదలే. ప్రపంచంలోని చమురు, సహజ వాయువులలో దాదాపు ఐదో వంతు (20 శాతం) 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' ద్వారా రవాణా అవుతుంది. అయితే, ఫిబ్రవరి చివరి నాటికి ఈ రవాణా దాదాపు పూర్తిగా నిలిచిపోయింది. ఫలితంగా ఇంధన మార్కెట్లలో ధరల హెచ్చుతగ్గులు ఒక 'రోలర్ కోస్టర్'లా మారిపోయాయి. ఈ పరిస్థితిని ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద చమురు, గ్యాస్ కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుని భారీగా లాభపడ్డాయి. ప్రధానంగా ఐరోపాకు చెందిన దిగ్గజ చమురు సంస్థలు లబ్ధి పొందాయి. ఈ కంపెనీలకు సొంతంగా ట్రేడింగ్ విభాగాలు ఉండటంతో, మార్కెట్‌లో ధరల్లో వచ్చిన భారీ మార్పులను తమకు అనుకూలంగా మార్చుకుని లాభాలు పెంచుకోగలిగాయి. ముఖ్యంగా బ్రిటిష్ పెట్రోలియం (బీపీ) కంపెనీ లాభాలు ఈ ఏడాది మొదటి మూడు నెలల్లోనే రెండింతలు పెరిగి 3.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ.30,230 కోట్లు)కు చేరుకున్నాయి. తన ట్రేడింగ్ విభాగం కనబరిచిన 'అసాధారణ' పనితీరు వల్లే ఈ స్థాయిలో లాభాలు వచ్చాయని సదరు కంపెనీ పేర్కొంది. షెల్ కంపెనీ తన మొదటి త్రైమాసిక లాభాలు 6.92 బిలియన్ డాలర్ల (సుమారు రూ.65,379 కోట్లు)కు పెరిగినట్లు నివేదించింది. ఇది విశ్లేషకుల అంచనాలను కూడా మించిపోయింది. మరో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ 'టోటల్ ఎనర్జీస్' చమురు, ఇంధన మార్కెట్లలోని హెచ్చుతగ్గుల కారణంగా 2026 మొదటి త్రైమాసికంలో తన లాభాలను దాదాపు మూడో వంతు పెంచుకుని, 5.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.51,014 కోట్లు)కు చేరుకుంది. మధ్యప్రాచ్యంలో ఇంధన సరఫరాకు ఏర్పడిన ఆటంకాల కారణంగా అమెరికా దిగ్గజ సంస్థలు ఎక్సాన్ మొబిల్, షెవ్రాన్ ఆదాయాలు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే తగ్గాయి. అయితే, ఈ రెండు కంపెనీలు విశ్లేషకుల అంచనాలను మించి రాణించాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి కంటే చమురు ధరలు ఇప్పటికీ గణనీయంగా ఎక్కువగానే ఉండటంతో, ఈ ఏడాది గడిచేకొద్దీ తమ లాభాలు మరింత పెరుగుతాయని అవి భావిస్తున్నాయి. కొన్ని అతిపెద్ద బ్యాంకులు కూడా ఇరాన్ యుద్ధ సమయంలో తమ లాభాలను భారీగా పెంచుకున్నాయి. జేపీ మోర్గాన్ ట్రేడింగ్ విభాగం 2026 మొదటి మూడు నెలల్లో రికార్డు స్థాయిలో 11.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1,09,585 కోట్లు) ఆదాయాన్ని ఆర్జించింది. ఇది ఆ బ్యాంక్ మొత్తం మీద తన చరిత్రలోనే రెండవ అతిపెద్ద త్రైమాసిక లాభాన్ని నమోదు చేయడంలో సహాయపడింది. అలాగే బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్లీ, సిటీ గ్రూప్, గోల్డ్‌మన్ సాక్స్, వెల్స్ ఫార్గో వంటి మిగిలిన 'బిగ్ సిక్స్' బ్యాంకులన్నీ కూడా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో గణనీయమైన లాభాలను సాధించాయి. మొత్తంగా, ఈ బ్యాంకులు 2026 మొదటి మూడు నెలల్లో 47.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4,50,621 కోట్లు) లాభాలను నివేదించాయి. భారీ స్థాయిలో జరిగిన ట్రేడింగ్ లావాదేవీలు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులకు, ముఖ్యంగా మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాక్స్ సంస్థలకు బాగా లబ్ధి చేకూర్చాయి" అని వెల్త్ క్లబ్ ప్రధాన ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ సుసానా స్ట్రీటర్ పేర్కొన్నారు. పెట్టుబడిదారులు రిస్క్ ఎక్కువగా ఉండే స్టాక్స్, బాండ్లను వదిలించుకుని, సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి పోటీ పడటంతో ట్రేడింగ్‌కు పెరిగిన డిమాండ్ వాల్ స్ట్రీట్ రుణదాతలకు బాగా కలిసివచ్చింది. అలాగే, ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరతను సొమ్ము చేసుకోవాలని పెట్టుబడిదారులు ప్రయత్నించడం వల్ల కూడా ట్రేడింగ్ లావాదేవీల పరిమాణం గణనీయంగా పెరిగింది."యుద్ధం వల్ల తలెత్తిన అస్థిరత ట్రేడింగ్ ఒక్కసారిగా పెరగడానికి కారణమైంది. పరిస్థితులు మరింత విషమిస్తాయన్న భయంతో కొందరు పెట్టుబడిదారులు తమ స్టాక్స్‌ను విక్రయించగా, మరికొందరు తక్కువ ధరల్లో కొనుగోలు చేశారు. ఇది మార్కెట్ మళ్లీ పుంజుకోవడానికి దోహదపడింది" అని స్ట్రీటర్ విశ్లేషించారు. ఎఫ్–35 ఫైటర్ జెట్ భాగాల సహా వివిధ ఉత్పత్తులను తయారుచేసే బీఏఈ సిస్టమ్స్, ట్రేడింగ్ అప్‌డేట్‌లో ఈ ఏడాది అమ్మకాలు, లాభాల్లో బలమైన వృద్ధిని ఆశిస్తున్నట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న 'రక్షణపరమైన ముప్పులు' ప్రభుత్వ రక్షణ వ్యయాన్ని పెంచుతున్నాయని, ఇది తమ కంపెనీకి 'అనుకూలమైన వాతావరణాన్ని' సృష్టించిందని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచంలోని అతిపెద్ద రక్షణ కాంట్రాక్టర్లలో మూడు సంస్థలైన లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్, నార్త్రోప్ గ్రూమ్మన్ 2026 మొదటి త్రైమాసికం చివరి నాటికి తమ వద్ద రికార్డు స్థాయిలో ఆర్డర్లు పేరుకుపోయినట్లు నివేదించాయి. అయితే, గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరిగిన రక్షణ రంగ సంస్థల షేర్లు, మార్చి మధ్య కాలం నుంచి తగ్గుముఖం పట్టాయి. ఈ రంగంలోని షేర్ల విలువ వాస్తవ స్థాయి కంటే ఎక్కువగా ఉందనే ఆందోళనల మధ్య ఈ క్షీణత కనిపిస్తోంది.

# సోషల్ మీడియాలో విజయ్ రికార్డ్

**చెన్నై, మే 13:**రాజకీయంగా ఎలా ఉన్నా సరే.. తమిళనాడు విజయ్ కి సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన ముఖ్యమంత్రి పాపులారిటీ ఉంటుంది. అతనికి బలమైన అభిమానులు ఉన్నారు. అతడు రాజకీయాలకు రాకముందే ఒక అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశాడు. దానిద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత ఆ అభిమాన సంఘం పేరుతో విజయ్ తండ్రి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తే ఒప్పుకోలేదు. చివరికి తన తండ్రి మీదనే విజయ్ పోలీస్ కేసు పెట్టాడు. ఆ తర్వాత కొద్ది రోజులపాటు విజయ్, ఆయన తండ్రి మాట్లాడుకోలేదు. ఆ సమయంలో విజయ్ తల్లి మధ్యవర్తి పాత్ర పోషించారుతమిళనాడు ముఖ్యమంత్రిగా స్వీకారం చేసిన తర్వాత విజయ్ గురించి స్థానిక మీడియా మాత్రమే కాదు నేషనల్ మీడియా కూడా విపరీతంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన లైవ్ ను దేశంలో ఉన్న అన్ని జాతీయ మీడియా సంస్థలు టెలికాస్ట్ చేశాయి. ఆ టెలికాస్ట్ సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. విపరీతమైన వ్యూస్ లభించడంతో విజయ్ నేషనల్ సెలబ్రిటీ అయిపోయాడు.



రాజకీయాలలో ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయబడలేదు. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఆ సమయంలో వారిద్దరు ఒకరిని ఒకరు బ్రదర్ అంటూ సంభోదించారు. విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు సంబంధించిన డైలీ అప్‌డేట్‌లు తెలుసుకోవడానికి అభిమానులు విపరీతమైన ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ చెల్లింపు తమిళనాడు సీఎంఓ పేజీకి గతంలో 4.4 లక్షల మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారు. సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 48 గంటల్లోనే ఆ పేజీ రికార్డు స్థాయిలో ఫాలోవర్లు పెరిగాయి. ఇప్పుడు ఆ సంఖ్య అంతకుమించి అనే స్థాయికి చేరుకుంది. దాదాపు పది లక్షల మంది కొత్త యూజర్లు యాడ్ అయ్యారు. ఎక్స్ పేజీకి మిలియన్ యూజర్లు యాడ్ అయ్యారు. దీనితో ఆ సంఖ్య రెండు మిలియన్లను దాటేసింది. విజయ్ కి ఉన్న అపారమైన అభిమాన గణానికి ఇది ఒక నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు. విజయ్ ప్రమాణ స్వీకార సమయంలో మాట్లాడిన మాటలు చాలా హుందాగా ఉన్నాయి. తమిళ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉన్నాయి. ప్రతి సందర్భంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి అనే అహాన్ని విజయ్ చూపించలేదు. ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది.. ఎలా పని చేస్తుందనే విషయాలపై స్పష్టత ఇచ్చారు. విజయ్ తమిళనాడు రాజకీయాలలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రజలకు సంకేతాలు ఇచ్చారు

# బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు

**కోల్ కత్తా, మే 13:**బెంగాల్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపి ఏం చేస్తుందనే ప్రశ్నకు తొలి సమాధానం చెప్పేశాడు బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి. తన రాజకీయ గురువు మమతా బెనర్జీకి ఇప్పటికే షాక్ ల మీద షాక్ లు ఇచ్చిన సువేందు అధికారి.. తాజాగా మరో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేసాడు. ఇప్పటికే ఎమ్మెల్యేగా ఓడిపోయి మమత దీనంగా ఇంట్లో కూర్చుని ఉన్నారు. భవిష్యత్తును తలుచుకుంటూ భయభయంగా గడుపుతున్నారు. ఇప్పటికే చాలామంది టీఎంసీ నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. కాకపోతే అధిష్టానం నుంచి ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ రాలేదు. 15 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న టీఎంసీ.. కార్యకర్తలను కాపాడుకోవడం ఇకపై కష్టమేమో. ఎందుకంటే అధికారాన్ని కోల్పోయిన మరుక్షణమే టీఎంసీ నేతలు కండువాను మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే బిజెపి అంత ఈజీగా వారిని పార్టీలోకి తీసుకొని అవకాశం కనిపించడం లేదు. వెస్ట్ బెంగాల్లో తొలిసారి గవర్నమెంట్ ని ఏర్పాటు చేసిన బిజెపి.. తన మార్క్ ను చూపించేందుకు సిద్ధమవుతోంది. తొలి క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానమైనది బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.. దీనికి సంబంధించి భారత సెక్యూరిటీ ఫోర్స్ కు అవసరమైన భూమిని బదిలీ చేయడానికి బెంగాల్ ప్రభుత్వం ఓకే చెప్పింది.. సరిహద్దుల్లో భద్రత.. బంగ్లాదేశ్ ప్రాంతం నుంచి చొరబాట్లను అడ్డుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. భూమి బదిలీ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన మొదలు పెడుతున్నారు. 45 రోజుల్లోనే ఇది పూర్తి చేస్తారు. భూమి బదిలీ జరిగిన వెంటనే భారత సెక్యూరిటీ ఫోర్స్ రంగంలోకి దిగుతుంది. వెంటనే ఫెన్సింగ్ నిర్మాణం ప్రారంభిస్తుంది. దీనివల్ల అక్రమ చొర బాట్లు ఆగిపోతాయని బెంగాల్ ప్రభుత్వం భావిస్తోంది. బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బంగ్లాదేశ్ విమర్శించింది. భూ కేటాయింపును బంగ్లాదేశ్ తీవ్రంగా తప్పు పట్టింది. ముళ్ళ తీగలకు భయపడేది లేదని స్పష్టం చేసింది. భద్రత విషయంలో భారత్ మానవత దృక్పథంతో ఆలోచించాలని సూచించింది. అయితే భారత్ అంతర్గత రాజకీయాలలో తాము వేలు పెట్టబోమని.. కేంద్రంతో సంబంధాలే తమకు ముఖ్యమని బంగ్లాదేశ్ ప్రకటించింది.. మరోవైపు చొరబాట్లను మాత్రమే తాము అడ్డుకుంటామని ఇప్పటికే కేంద్రం పదేపదే స్పష్టం చేసింది.

# జగన్ తో దోస్తి...

## వయా విజయ్ రాహుల్ ప్లాన్

**చెన్నై, మే 13:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు బిజెపి పై పల్లెత్తు మాట అనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా స్వరం పెంచుకుంది. దేశ ప్రజలు పొదుపు పాటించాలని ఏడు అప్పీల్స్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. వాటిని జాతీయ మిషన్ గా ప్రకటించారు. అయితే ఇప్పుడు వ్యతిరేకంగా వైసీపీ కామెంట్లు పెడుతోంది. గతంలో కేంద్రం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా శభాష్ అని పొగిడేవారు జగన్. బిజెపి అడగకుండానే మద్దతు తెలిపేవారు. కానీ ఇప్పుడు సడన్ గా రూటు మార్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ పొదుపు మంత్రాన్ని బోధిస్తే.. దానిని తప్పు పడుతూ మాట్లాడారు పేర్ని నాని. ప్రధాని స్థాయి నేతను చులకన చేస్తూ మాట్లాడారు. తమిళనాడులో విజయ్ గెలుపుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన చేంజ్ కనిపిస్తోంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్రమంలో సాక్షి మీడియా చూపించిన ప్రత్యేక ఆసక్తి ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. విజయ్ గెలుపును ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించింది సాక్షి. అంతటితో ఆగకుండా



ఆయనకు రాహుల్ గాంధీతో ఉన్న పాత స్నేహాన్ని హైలైట్ చేస్తోంది. అయితే రాహుల్ ను ఎత్తిచూపడం ద్వారా.. ఏపీలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు దిశగా జగన్ ఆలోచన చేస్తున్నారా అనేది ఒక అనుమానం. ఏపీలో జవసత్వాలు లేకుండా ఉంది కాంగ్రెస్ పార్టీ. అయినా సరే ఆ పార్టీకి ఓటు బ్యాంకు ఉంది. మళ్లీ జగన్ రూపంలో పొత్తు పెట్టుకుంటే క్యాడర్ ఉత్సాహంతో పనిచేసి.. ఐదు నుంచి 10% ఓటర్లు యాక్టివ్ అవుతారు. సంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉన్న చాలా వర్గాలు తిరిగి యాక్టివ్ అవుతాయి. విజయ్, రాహుల్ గాంధీ మధ్య ఉన్న బంధాన్ని సాక్షి విపరీతంగా ప్రచారం చేయడం చూస్తుంటే.. ఏపీలో ఏదో పొత్తుల వ్యూహం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్నేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలను పరిశీలిస్తే.. నేరుగా బిజెపి పై కానీ.. ఎన్డీఏ ప్రభుత్వం పై కాని విమర్శించిన దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు నేరుగా ప్రధానిని టార్గెట్ చేయడం ద్వారా చూస్తుంటే మాత్రం ఏదో ఒక అనుమానం వ్యక్తం అవుతుంది. పైగా ఏపీ రాజకీయాలపై ఎక్కువగా దృష్టి పెట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. జాతీయస్థాయి విధానాలపై బిజెపిపై విమర్శలు చేయడం చూస్తుంటే మాత్రం పక్క వ్యూహం అన్నట్టు అర్థమవుతోంది. ఇక ముసుగులో గుద్దులాట వద్దు అన్నట్టు ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా జగన్ అభ్యంతరాలు తెలుపుతూ ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.. ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీ వ్యక్తిగత ప్రయాణాలపై కూడా వైసిపి నేతలు మాట్లాడుతున్నారంటే.. బిజెపితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవడం లేదని.. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు ఒక మార్గమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పొదుపు చేస్తే.. అమెరికాను దాటేయచ్చు

**ముంబై, మే 13:**మన ఇంట్లో బియ్యం, పప్పులు మాత్రమే ఉన్నాయి. అవి వండుకోవడానికి నూనె, ఇతర పదార్థాలు కావాలి. అవి కావాలంటే కొనుగోలు చేయాలి. ఒక స్థాయి వరకు కొనుగోలు చేయవచ్చు. వాడకం స్థాయి దాటిపోతే బియ్యం, పప్పులలో కొంతమేర అమ్ముకొని వాటిని కొనుగోలు చేయాలి. ఇలా అమ్ముకుంటూ పోతే తినడానికి బియ్యం, పప్పులు మిగలవు. ఇప్పుడు అర్థమైంది కదా.. నరేంద్ర మోడీ భాగ్యనగరంలో పర్యటనకు వచ్చినప్పుడు ఎందుకు బంగారం కొనుగోలు చేయవద్దని చెప్పారో.. ప్రధాని మాటలను నెగిటివ్ కోణంలో చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మన దేశానికి సంబంధించి దిగుమతులు ప్రతి ఏడాది పెరిగిపోతున్నాయి. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. భారత ఆర్థిక శాఖ నివేదిక ప్రకారం మన దేశం ప్రతి ఏడాది 900 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నది. గత ఏడాది ఇంధనం, బంగారం, వంట నూనెలు, ఎరువుల కోసం ఏకంగా 23 లక్షల కోట్లను ఖర్చు పెట్టింది. మన దేశానికి సంబంధించి దిగుమతుల బిల్లు ఏకంగా 74 లక్షల కోట్ల వరకు ఉంటుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక మనం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న దేశంగా కొనసాగుతున్నాం. మన దేశ జనాభాకు.. ఉన్న నిలువలను కాస్త అంచనా వేసుకుంటే తొమ్మిది నుంచి 11 నెలల వరకే సరిపోతాయి. ఒకవేళ అవి గనక కరిగిపోతే ఆర్థిక సంక్షోభానికి దారి తీయవచ్చు. అందువల్లే దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ తరహాలో సూచనలు చేశారు. మన దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు 728 బిలియన్ డాలర్లు గా ఉన్నాయి. ఇది ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలు పెట్టక ముందు. దీనిని మన



కరెన్సీలో కనుక చెప్పగలిగితే 69.4 లక్షల కోట్లు. కేవలం రెండు నెలల్లోనే యుద్ధం వల్ల ఫారెక్స్ నిల్వలు 690.69 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ముఖ్యంగా దిగుమతుల బిల్లు 775 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇందులో ముడి చమురు, బంగారం, ఔషధాలు, సెమీ కండక్టర్లు, ఇతర ఉత్పత్తులు ఉన్నాయి. అయితే ఇందులో ఎరువులు, వంట నూనెలు, బంగారం బిల్లు అధికంగా ఉండడం విశేషం. దిగుమతుల మీద విపరీతంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ఫారెక్స్ నిలువలు ఘోరంగా కరిగిపోతున్నాయి. దీనికి తోడు డాలర్ విలువ మరింత పెరిగిపోతోంది. రూపాయి విలువ తగ్గిపోతుంది. దీనివల్ల ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్లు రావడం లేదు. ఫలితంగా దేశం లో ఆర్థికంగా అత్యవసర పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. అందువల్లే నరేంద్ర మోడీ ఈ మాటలు చెప్పారు. దీన్ని ప్రతిపక్షాలు వేరే విధంగా అన్వయించుకున్నప్పటికీ.. అసలు విషయం మాత్రం ఇదే. విదేశీ మారక ద్రవ్య నిలువలు అధికంగా ఉంటే.. మనం అమెరికాను కూడా సులభంగా దాటిపోవచ్చు. దానికి కావాల్సింది మనలో పొదుపు మాత్రమే. దానిని కొనసాగిస్తే ఇక తిరుగుండదు.

# అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్

**హైదరాబాద్, మే 13**: మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు(వీహెచ్) విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి



అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు...

## చదువుల తల్లి స్థలం కోసం ఎంపీ అరవింద్ ధర్మదీక్ష

## జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

**రాయికల్** :రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారిని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు



పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్‌రాజు చైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము,తోపారపు సురేష్,పటేల్ రాము,సమల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గోల్డన్ స్ట్రోక్...

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థను ఊపిరి ఆడనివ్వకుండా చేస్తోంది. పెరుగుతున్న నిర్మాణ వ్యయం, ముడిసరుకు కొరత, విదేశీ మారక నిల్వలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అత్యంత కఠినమైన నిర్ణయాల వైపు అడుగులు వేస్తోంది. మరో వైపు కేంద్రం బంగారం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతుల మీద సుంకం రెట్టింపు చేసింది. ఇప్పటిదాకా అది ఐదు శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏకంగా 10 శాతానికి పెరిగిపోయింది. ఇది మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఆభరణాల తయారీకి వాడే వస్తువులు.. ఇతర లోహాలు.. పారిశ్రామిక దిగుమతులకు కూడా ఇది వర్తిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.. ఇప్పటికే బంగారం ధర (24 క్యారెట్లు) 1,40,000 మించి ట్రేడ్ అవుతోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆ ధర మరింత పెరిగే అవకాశం ఉంది.బంగారం దిగుమతులు పెరుగుతుండడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ధరలు పెరుగుతున్నప్పటికీ చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేస్తున్నారు. మార్కెట్ నిపుణులు కూడా బంగారం మీద ఇన్వెస్ట్ చేయాలని సూచనల మీద సూచనలు చేస్తున్న నేపథ్యంలో..



చాలామంది ఇతర రంగాలను పక్కనపెట్టి.. కేవలం బంగారం మీద మాత్రమే ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో.. ఇతర రంగాలలో కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి అంతగా సాగడం లేదు. అందువల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని తెలుస్తోంది. బంగారం కొనుగోళ్లు ఏడాదిపాటు తగ్గిపోతే మన దేశానికి సంబంధించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయని కేంద్రం అంచనా వేస్తోంది.కేవలం బంగారం, ఇతర ఖరీదైన లోహాలు మాత్రమే కాదు.. ఆహార పదార్థాల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. దేశంలో ఏప్రిల్ నెలకు సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. నాలుగు నెలల క్రితం ఇది 3.48 శాతంగా ఉండేది. జనవరిలో 2.74 శాతంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం ఆహార ధరల పెరుగుదలే. వరుసగా ఆలు.. ఉల్లి.. టమాటా ధరలు క్రాష్ అయ్యాయి. మిగతా ఉత్పత్తుల ధరలు పెరిగాయి. దీంతో నాలుగు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం గడిచిన నాలుగు నెలల్లో 2.13 శాతం నుంచి 4.2 శాతం వరకు పెరిగింది. జ్యువెలరీ, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై ఏప్రిల్ లో ద్రవ్యోల్బణం 53.61 శాతానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నిర్మాణ పనులను రెండేళ్ల పాటు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సిఫార్సు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది.నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రల్ సెక్రటేరియట్ పునర్నిర్మాణ పనులను కూడా ప్రస్తుతానికి వాయిదా వేయనున్నారు. నిర్మల్ భవన్, ఉద్యోగ్ భవన్ వంటి భవనాల కూల్చివేత, కొత్త నిర్మాణాలను వాయిదా జాబితాలో చేర్చారు. యుద్ధం కారణంగా స్టీల్, సిమెంట్ వంటి ముడిసరుకుల సరఫరాలో అంతరాయం కలగడం, దిగుమతి ఖర్చులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# హస్తం పార్టీలో మోడీ చిచ్చు...

- మొదటి పేజీ తరువాయి

వ్యూహాత్మక సంభాషణలతో ప్రత్యర్థులను కట్టిపడేయడంలో పొలిటికల్ మాస్టర్ నరేంద్ర మోదీ. అంతలా గంభీరంగా ఉండే మోదీ తాజా హైదరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో సరదాగా మాట్లడుతూ సీఎంను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గుజరాత్‌కు ఇచ్చిన నిధులు తెలంగాణకు సైతం ఇవ్వాంటూ వేదికపై మోదీని రేవంత్ రెడ్డి కోరితే, గుజరాత్ కు మించిన అభివృద్ధి కావాలంటే మాతో చేతులు కలపాలంటూ రేవంత్ ను ఆహ్వానించడం, మోదీ ఆఫర్ కు చేతులు జోడించి సీఎం రేవంత్ నవ్వుతున్న విధానం తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో హీట్ పుట్టిస్తున్నాయి.తెలంగాణలో ఇప్పుడున్న ప్రధాన పార్టీలలో మాస్ ఇమేజ్ ఉన్న నాయకులలో ముందు వరుసలో ఉన్నది సీఎం రేవంత్ రెడ్డి. రెండుసార్లు బీఆర్ఎస్ తిరుగులేని అధికారాన్ని సైతం తన మాస్ ఇమేజ్ తో దెబ్బకొట్టి, కాంగ్రెస్ లో చేరిన అతి తక్కువ కాలంలోనే సీఎం పదవి చేపట్టిన మాస్ పొలిటీషియన్ రేవంత్ రెడ్డి. కానీ ఇలా ఓ మాస్ ఇమేజ్ ఉన్న లీడర్ బీజేపీ లో లేరనే చెప్పొచ్చు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , ఈటెల ఇలా వీరితో బీజేపి ఇప్పటికే చేసిన ప్రయోగాలు అంతగా ఫలించలేదు. ఇన్నాళ్లు బీజేపీలో కాస్త మాస్ ఇమేజ్ ఉన్న బండి సంజయ్ ఇప్పుడు కొడుకు కేసుతో చిక్కుల్లో పడ్డారు. నేతల మధ్య ఈగోలే తెలంగాణలో కమలం కొంపముంచుతున్నాయనే అపవాదు ఉండనే ఉంది.ప్రత్యర్థి పార్టీలో ఉన్న మాస్ నేతపై మోదీ కన్నేశారనే టాక్ వినిపిస్తోంది. వెస్ట్ బెంగాల్ లో అసాధ్యమనుకున్న బీజేపి గెలుపును సుసాధ్యం చేసి చూపించారు నరేంద్ర మోదీ. బీజేపి నెక్ట్స్ టార్గెట్ తెలంగాణలో అధికారం చేపట్టడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనైనా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకపోతే , క్యాడర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే ఇంకా ఎన్నాళ్లు వేరే పెళ్లికి మన డ్యాన్సులంటూ ఒకప్పటి సొంత పార్టీ నేతలే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. రేవంత్ ను ఇప్పటి నుండే దగ్గర చేసుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలతో రేవంత్ కు ప్రాధాన్యత తగ్గితే, అక్కడ లెక్కలు తేడా వస్తే కమలం గూటికి లాగేయొచ్చనే ఆలోచనలో మోదీ ఉన్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అందుకేనేమో రేవంత్ రెడ్డితో మోదీ ఈ సాన్నిహిత్యం అంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు.ఇప్పుడున్న పరిస్దితిలో రేవంత్ కాంగ్రెస్ పార్టీని వీడరు. సీఎం పదవి వదులుకోరు. కానీ భవిష్యత్ లో కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైతే, తన కుర్చీకే ఎర్త్ పెట్టే పరిస్దితులు వస్తే, రేవంత్ కు ఉన్న సెకండ్ ఆప్షన్ బీజేపీ అనే ఆలోచనలో రేవంత్ ఉన్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాతో కలసి రండి రేవంత్ అంటూ మోదీ అన్నప్పుడు రేవంత్ నవ్వులు, స్పందించిన తీరు రేవంత్ కు సైతం మోదీపై ఉన్న అభిమానం బహిర్గతం చేస్తున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలకు పెట్టని కోట అనే అభిప్రాయలు ఉండనే ఉన్నాయి. సీనియర్లు, జూనియర్లు, సీఎం వర్గం, మరో వర్గం అంటూ వర్గాల కుమ్ములాటలు ఆరని చిచ్చులా నిత్యం రగులుతూనే ఉంటాయి. అయితే తాజాగా రేవంత్ రెడ్డిపై మోదీ చేసిన వ్యాఖ్యలు. మాతో కలిసి రమ్మంటూ, దగ్గరైన తీరు తెంగాణ కాంగ్రెస్ లో గుబులు పుట్టిస్తున్నాయి. మాస్ లీడర్ ఇమేజ్ ఉన్న రేవంత్ ను మోదీ లాగేస్తే మా పరిస్దితేంటనే అభద్రత కాంగ్రెస్ లో నెలకొనేందుకే మోదీ ఇలా మాట్లాడారనే వారు లేకపోలేదు. కావాలనే కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాల పెట్రోల్ లో మోదీ అగ్గి పెట్టారనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే రేవంత్ కు మోదీ కావాలనే దగ్గరైయ్యారనేవారు లేకపోలేదు.ఇదే అవకాశంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేక వర్గం మోదీ, రేవంత్ సాన్నిహిత్యాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎదుట తమకు అనుకూలంగా వాడుకోవడం ద్వారా రేవంత్ ను టార్గెట్ చేస్తారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తానికి ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న సమేతను తాజాగా హైదరాబాద్ పర్యటనలో నిజం చేశారు మోదీ. సీఎం రేవంత్ ను నవ్వుతూ దగ్గర చేసుకోవడం ద్వారా అటు బీజేపీకి ఊపు, ఇటు కాంగ్రెస్ లో గుబులు పుట్టించారు.

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

- మొదటి పేజీ తరువాయి

వర్తమాన రాజకీయ విషయాలు చాలానే వచ్చేయని అంతా అనుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నద్దే బీజేపీ పెద్దల లక్ష్యంగా కనిపిస్తోంది ఇక దానికి ముందు అంటే కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే ఇది లిట్మస్ టెస్ట్ లాంటిది అన్న మాట. మూడు పార్టీలకు జనాదరణ ఎలా ఉంది అన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుంది అని భావిస్తున్నారు. ఆంధ్ర పార్టీలుగా ముద్రపడ్డ జనసేన టిడిపిలను జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనాలు కనుక ఆదరిస్తే ఖచ్చితంగా 2028 నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి పోటీకి తయారుగా ఉంటుంది అని అంటున్నారు. ఇక చూస్తే ఇప్పటివరకు తెలంగాణ బిజెపి నేతలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ పెద్దలు ఇప్పుడు స్వయంగా తామే అన్నీ పర్యవేక్షించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ బిజెపి నేతలు పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్టుగా చెబుతున్నారుతెలంగాణాలో ఎవరితోనూ పొత్తులు వద్దు తామే సొంతంగా అధికారులను బిజెపిని తెస్తామని చెప్పిన కాషాయం నేతలు తలోదిక్కుగా విడిపోయి వర్గ పోరుని పెంచి పోషిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలకు దిగటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నాళ్లు గడిచిన బిజెపి ప్రతిపక్షంలోనే వెనక సీట్ లోనే ఉంటుంది అని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. దాంతో గేర్ మార్చి స్పీడ్ పెంచాలని స్వయంగా నరేంద్ర మోడీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీని జనసేనను కలుపుకుంటే తెలంగాణ అంతటా క్షేత్రస్థాయిలో బిజెపికి అవసరమైన బలం సమకూరుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని బీఆర్ఎస్ ని గట్టిగా ఢీ కొట్టి తాము అధికారంలో వచ్చేందుకు వీలు అవుతుందని బీజేపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ పెద్దలు టీడీపీతో పొత్తుల విషయంలో తెలంగాణ బిజెపి నేతల సూచనలు కాని వాళ్ళ అభ్యంతరాలను కానీ పట్టించుకునే అవకాశాలు ఏమాత్రం కనిపించట్లేదు. చంద్రబాబుతో పొత్తు వద్దు అని తెలంగాణ బిజెపి నేతలు గతంలో చెప్పి ఉన్నా కానీ ఇప్పుడు ఆ పరిస్థితి అయితే లేదు. కేంద్ర బీజేపీ నేతలు చంద్రబాబుతోనూ పవన్ తోనూ పొత్తుకు కుదిరించే పనిలో ఉన్నారని అంటున్నారు. దాంతో తెలంగాణలోనూ ఎన్డీఏ కూటమి రాబోయే ఎన్నికలకు సంసిద్ధమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది దీంతో తెలంగాణ రాజకీయంలో పెను మార్పులు సంభవిస్తాయని అంతా అంటున్నారు.

# మహిళ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, మహిళల నాయకత్వ వికాసం, సామాజిక మార్పు వంటి అంశాలను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం చేతుల మీదుగా మహిళా సాధికారత, మహిళా విజయాల ఆవిష్కరణ ఉంటుందన్నారు."ఇందిరా మహిళాశక్తి" కార్యక్రమం కింద మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని మంత్రి సమీక్షించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి, వ్యాపార అవకాశాల కల్పనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ దానకిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై సర్కార్ మీన మేషాలు

- మొదటి పేజీ తరువాయి



బలంగా ఉన్నదనేది అందరూ ఒప్పుకునేదే. అందుకు ఇక్కడ ఎమ్మెల్యేల సంఖ్యాబలమే అందుకు నిదర్శనం. అర్బన్ ఓటర్ల విషయానికి వస్తే, బీజేపీ వైపే అనుకూలమైన పవనాలు వీస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. మొదటి నుంచీ అర్బన్ ఓటర్లలో బీజేపీకి పట్టు ఉండటం, కోర్ అర్బన్ ఏరియాల్లో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలూ ఉండటం ఆ పార్టీకి కలిసొచ్చే అంశమని చెప్పవచ్చు.ఎంపీల విషయానికొస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బలం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కే అత్యధిక స్థానాలు దక్కాయిఅయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించడం లేదనే ప్రశ్న తలెత్తుతున్నది. మూడు పార్టీలకు సమానమైన బలం ఉన్నప్పుడు, సాధారణంగా అధికార పార్టీకి మరింత అనుకూలం ఉంటుంది కనుక.. త్వరగా ఎన్నికలు నిర్వహిస్తే, సానుకూల ఫలితాలే వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం నగరంలో ప్రత్యేక అధికారుల పాలనలోనే సాగుతున్నది. స్థానిక సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఉంటేనే క్షేత్రస్థా యిలో సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. మూడు కార్పొరేషన్ల పరిధిలో ఎమ్మెల్యేల సంఖ్య 18 నుంచి 27 మందికి పెరిగే అవకా శం ఉంది.అయినప్పటికీ, కార్పొరేటర్లు లేకపోవడంతో పాలన, అభివృద్ధి పనులపై ప్రతికూల ప్రభావం పడతున్నది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 150 డివిజన్లు డీలిమిటేషన్‌తో 243 డివిజన్లయ్యాయి. విలీన మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల పరిధిలో మరో 57 డివిజన్లు ఏర్పాటయ్యాయి. అలా డివిజన్ల సంఖ్య 300కి పెరిగింది.ముంబైలో గతంలో అమలు చేసిన ఎన్నికల వ్యూహా న్ని హైదరాబాద్‌లోనూ అమలు చేసే అవకాశం ఉందని ప్రచారం సాగుతున్నది. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలో 2017 తర్వాత, ఇటీవల బల్దియా ఎన్నికలు జరిగాయి. సుదీర్ఘకాలం తర్వాత, తాజాగా బల్దియా కౌన్సిల్ కొలువదీరింది. దీంతో ఏళ్లపాటు అక్కడ ప్రత్యేక అధికారుల పాలన సాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డివిజన్ల విభజన, జనాభా సమతుల్యత వంటి సంస్కరణలు చేపట్టాయి.దీనివల్ల రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ రాజకీయపరమైన ప్రయోజనాలు పొందా యి. ఇప్పుడు హైదరాబాద్ విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు అదే మార్గంలో వెళ్లే సంకేతాలు కనిపిస్తున్నాయి. డివిజన్ల సంఖ్య పెంచడం, ఇతర సంస్కరణలు చేపట్టడ చూస్తుంటే, అది బీఎంసీ మాడల్‌లో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడం పరిణమించింది. ప్రత్యేకాధికారులు సమస్యలను సమర్థంగా పరిష్కరించలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొం దరు నాయకులు నగరవాసుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా మేల్కొని ఎన్నికలను త్వరగా నిర్వహించి, పాలనను పట్టాలెక్కించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా నష్టపోయే ప్రమా దం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నగరవాసుల్లో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరుకోకముందే, బల్దియా ఎన్నికల దిశగా అడుగులు వేయాలని సూచిస్తున్నారు.వాస్తవానికి నగరవాసులు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదిస్తుంటా రు. అసలు.. ప్రజాప్రతినిధులే లేకపోతే, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి.. ఏ అధికారిని సంప్రదించాలి.. తమ సమస్యలకు ఎలా పరిష్కారం లభిస్తుందని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నిర్వ హణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయడం వెనుక రాజకీయ లెక్క లు ఉన్నట్లు కనిపిస్తున్నది.డివిజన్ల విభజన, కొత్త ప్రాంతాల కూర్పు వంటి అంశాలను సాకుగా చూపి కాలయాపన చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఓటమి భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని మండిపడుతున్నాయి. డివిజన్లు పెంచడం, జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా కొన్ని ప్రాంతాలను చేర్చడం, బల్దియాను మూడు కార్పొరేషన్లుగా విభజించడమంతా వ్యూహా త్మక ఆలస్యమేనని ఘంటాపథంగా చెబుతున్నాయి.

వార్తాతరంగాలు



## రోజుకు రూ.2 వేలు...
# హైదరాబాద్ జైల్లో ఒక రోజు ఖైదీగా గడిపే చాన్స్!

**హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో 'ఫీల్ ది జైల్' కార్యక్రమం ప్రారంభం**
**ఫీజు చెల్లించి 12 లేదా 24 గంటలు జైలులో గడిపే అవకాశం**
**ఖైదీల జీవనశైలి, స్వేచ్ఛ విలువపై అవగాహన కల్పించడమే లక్ష్యం**
**జైలు పరిణామ క్రమాన్ని తెలిపేలా కొత్తగా జైల్ మ్యూజియం ఏర్పాటు**
**ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలులో అధికారులు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సాధారణ పౌరులు కూడా జైలు జీవితాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కల్పిస్తున్నారు. ఖైదీల జీవనశైలి, వారు ఎదుర్కొనే పరిస్థితులు, స్వేచ్ఛ విలువ గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా 24 గంటల పాటు జైలులో గడపాలనుకునే వారు రూ. 2,000 చెల్లించాల్సి ఉంటుంది. 12 గంటల అనుభవం కోసం రూ. 1,000 ఫీజుగా నిర్ణయించారు. ఇందులో పాల్గొన్న వారికి ప్రత్యేకంగా రూపొందించిన జైలు గదులలో బస కల్పిస్తారు. ఖైదీలకు ఇచ్చే భోజనం అందించి, జైలు నిబంధనలు, ఖైదీల దినచర్యను పాటింపజేస్తారు. మంగళవారం చంచల్‌గూడలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్ఐసీఏ) ప్రాంగణంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. దీంతో పాటే కొత్తగా ఏర్పాటు చేసిన జైల్ మ్యూజియంను కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ మ్యూజియంలో నిజాం కాలం నాటి జైళ్ల నుంచి ఆధునిక సంస్కరణ కేంద్రాల వరకు జరిగిన మార్పులను ప్రదర్శనకు ఉంచారు. పాతకాలపు సంకెళ్లు, జైలు గదులతో పాటు భక్త రామదాసు, దాశరథి కృష్ణమాచార్యులు వంటి ప్రముఖులు జైలు జీవితం గడిపిన వివరాలను పొందుపరిచారు. అంతేగాక నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణంలో ఖైదీల పాత్ర వంటి ఆసక్తికరమైన అంశాలను ఈ మ్యూజియంలో చూడవచ్చు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. "జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, సంస్కరణ, పరివర్తన కేంద్రాలుగా చూడాలి. నేరస్థులకు శిక్షతో పాటు పునరావాసం, రెండో అవకాశం కల్పించడంపై ఒక ప్రగతిశీల సమాజం దృష్టి సారించాలి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం రాష్ట్ర సంస్కరణ చర్యలలో ఒక కొత్త అధ్యాయమని, దీనివల్ల జైళ్ల పరిపాలన, ఖైదీల పునరావాసంపై ప్రజలకు మెరుగైన అవగాహన కలుగుతుందని జైళ్ల శాఖ డీజీపీ సౌమ్య మిశ్రా తెలిపారు. గతంలో సంగారెడ్డి హెరిటేజ్ జైలు మ్యూజియంలో ప్రారంభించిన 'ఒక రోజు జైలు అనుభవం' కార్యక్రమం నుంచి స్ఫూర్తి పొంది, మరింత వ్యవస్థీకృతంగా చంచల్‌గూడలో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, డబ్బులు చెల్లించి ఖైదీగా ఒక్కరోజు గడపాలన్న ఆలోచనపై నెటిజన్లు ఆసక్తిగా స్పందిస్తున్నారు.

## పోలీసుల విచారణకు
# హాజరుకాని బండి భగీరథ్



**హైదరాబాద్, మే 13:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. దీచీా 74,75 తో పాటు సెక్షన్ 5 (ఌ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఌ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. రేపు(గురువారం) ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు ప్రత్యేక సమావేశం

**ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్:** హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ ఆఫిషియో సభ్యుడిగా హాజరైయారు. ఈ సమావేశంలో చైర్మన్ దండి లక్ష్మీ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. కమిషనర్ మల్లికార్జున్ ము న్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ నిర్వహించారు. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య, భూక్యా సరోజన, మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ లాల్ ఎన్నిక అయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజన,మహమ్మద్ హసన్ లు ప్రమాణ స్వీకారం చేయించారు మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజ,మహమ్మద్ హసన్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మమాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఒకటి ఖాళీగా ఉంది భిన్నాభిప్రాయాలు ఉన్నాయి ఏకాభిప్రాయం కోసం చేస్తున్న కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల హుస్నాబాద్ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలి. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోతాం. 20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలని అన్నారు.

# హైదరాబాద్లో మరో నేపాలీ గ్యాంగ్ భారీ దోపిడి

**మేడ్చల్:** మాజీ ఐపీఎస్ భార్య హత్య ఉదంతం మరువకముందే నేపాలీ గ్యాంగ్ మరో దారుణం కి దిగింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల్ఫ్ ఎంక్లేవ్లో నివాసం ఉండే డా. విజయలక్ష్మి, మురళీమోహన్ దంపతులకు మత్తు మందు ఇచ్చి, కాళ్లు చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడింది. 60 తులాల బంగారం, రూ. 30 వేలు దొంగలించినట్లు గుర్తించారు. 13 రోజుల క్రితం పనిలో చేరిన ఇద్దరు నేపాలీలతో పాటు మరో ఐదుగురు కలిసి ఈ దోపిడీకి పాల్పడినట్లు సమాచారం.

# హైదరాబాద్ బెటర్

## వైరల్ గా మారిన బెంగళూర్ టెకీ కామెంట్స్

**హైదరాబాద్, మే 13:** సాఫ్ట్‌వేర్ హబ్‌లుగా పేరుగాంచిన హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య పోలిక ఈనాటిది కాదు. ఐటీ కంపెనీలు, జీవన ప్రమాణాలు, వాతావరణం.. ఇలా ప్రతి విషయంలోనూ ఈ రెండు నగరాల మధ్య పోటీ ఉంటుంది. అయితే తాజాగా ట్రాఫిక్ విషయంలో ఈ రెండు నగరాల మధ్య జరిగిన ఒక ఆసక్తికర చర్చ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ రోడ్ల మౌలిక సదుపాయాలను చూసి ఓ బెంగళూరు వ్యక్తి ఆశ్చర్యపోతూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. ఆర్చీ సేన్‌గుప్తా అనే వ్యక్తి ఎక్స్ వేదికగా తన అనుభవాన్ని పంచుకుంటూ.. "నేను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాను. ఇక్కడ 12 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో పూర్తి చేశానంటే నా బెంగళూరు మెదడుకు అర్థం కావడం లేదు. ఎందుకంటే బెంగళూరులో 30 నిమిషాలు అంటే కేవలం ఒక కిలోమీటరు ప్రయాణించినట్లే లెక్క. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిజంగా అద్భుతం" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే 43,000కు పైగా వ్యూస్, వందలాది కామెంట్లతో నెట్టింట జోరుగా చర్చ నడిచింది. "నేను ఆఫీసు నుండి





బయలుదేరినప్పుడు 50 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 45-55 నిమిషాల్లోనే చేరుకుంటాను" అని ఒక హైదరాబాద్ యూజర్ గర్వంగా చెబితే.. "నేను బెంగళూరు నుండి హైదరాబాద్ మారినప్పుడు నా ప్రయాణ సమయం అకస్మాత్తుగా నార్మల్ అయిపోయింది" అని మరొకరు తన అనుభవాన్ని పంచుకున్నారు. 5 కిలోమీటర్లు అంటే అది చాలా పెద్ద దూరం అని నమ్మేలా బెంగళూరు ట్రాఫిక్ మనల్ని మార్చేసింది అంటూ కొందరు వాపోయారు. బెంగళూరులో ప్రజా రవాణా, రోడ్ల ప్రణాళికపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అయితే అందరూ హైదరాబాద్‌ను పొగడటంతో ఏకీభవించలేదు. "మీరు ఆదివారం ప్రయాణించి ఉంటారు, వర్షం పడినప్పుడు మా ట్రాఫిక్ చూడండి.. త్వరలోనే మేము కూడా బెంగళూరు స్థాయికి చేరుకుంటాము" అని కొందరు స్థానికులు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని విశాలమైన రోడ్లు, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కింద నిర్మించిన ఫ్లైఓవర్లు, మల్టీ లెవల్ గ్రేడ్ సెపరేటర్లు, అత్యంత వేగవంతమైన ఔటర్ రింగ్ రోడ్ నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేశాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి బెంగళూరు టెక్కీ చేసిన ఈ పోస్ట్ రెండు నగరాల మౌలిక సదుపాయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మరోసారి ఎత్తిచూపింది. హైదరాబాద్ ప్రణాళికాబద్ధంగా దూసుకుపోతుంటే, బెంగళూరు తన పాత ట్రాఫిక్ కష్టాల నుండి బయటపడటానికి ఇంకా కష్టపడుతూనే ఉంది.

# ప్రధాని మోడీ తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పి.. ఆంధ్రాకు పైసలు ఇచ్చిండు

**పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదా పై ఒక్క మాట కూడా మాట్లాడలేదు**
**ప్రధాని మోడీ వస్తే బీఆర్ఎస్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లడలేదు**
**నీళ్ల కోసమే పుట్టిన రాష్ట్రం మనది. కానీ గోదావరి లో పావు, కృష్ణాలో అర శాతం నీళ్లు కూడా వాడుకోలేదు**
**బండి సంజయ్ కుమారుడు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి**
**బాధితురాలి ఫోటోలు బయట పెట్టిన వారిని అరెస్ట్ చేయాలి:కవిత**



**హైదరాబాద్:** బండి సంజయ్ కుమారుడి మీద చాలా గంభీరమైన ఆరోపణలు వచ్చాయి. అలాంటి సందర్భంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న వేదిక ను బండి సంజయ్ పంచుకోవటం శోచనీయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత అన్నారు. కుటుంబ సభ్యులపై అంత గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పుడు బండి సంజయ్ ఆ మీటింగ్ కు వెళ్లాల్సింది కాదు. దాని కారణంగా పెద్ద వాళ్ల పిల్లలు ఏమీ తప్పుచేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తారనే భావన ప్రజల్లోకి వెళ్లింది. ఏ ఆరోపణలు వచ్చిన సరే ముందుగా నిందితులను దేశం దాటించటం బీజేపీకి అలవాటు. అందుకే బండి సంజయ్ కుమారుడు దేశం దాటి వెళ్లకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి. అప్పుడు మాత్రమే పారదర్శకంగా విచారణ జరుగుతుందని ప్రజలకు విశ్వాసం వస్తుందని అన్నారు. కొన్ని పార్టీల వాళ్లు ఒక ట్వీట్ వేసి మొత్తం సమస్యను పరిష్కరించినట్లు చేస్తున్నారు. వాళ్లు నేను ఎందుకు స్పందించటం లేదంటూ నానా హంగామా చేస్తున్నారు. కానీ ఒక ఆడపిల్ల అంశం వచ్చినప్పుడు చాలా సంయమనంగా వ్యవహరించాలి. అందులోనూ అమ్మాయి మైనర్ అయినప్పుడు మనం ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ సమాజం మగ పిల్లవాళ్లను క్షమిస్తుంది. కానీ ఆడపిల్లలను మాత్రం క్షమించదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫోటోలు బయటకు వచ్చాయి. దీని కారణంగా ఆ అమ్మాయి జీవితం నష్టపోయే ప్రమాదం ఉంది. వాటిని పోస్ట్ చేసిన ఖాతాలను గుర్తించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. మేము ఎప్పుడైనా సరే ఆడపిల్లల పక్షమే. వారికి అండగా ఉంటూనే ఉంటాం. ప్రధాని మోడీ వచ్చి తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పారు. ఆంధ్రాకు మాత్రం పైసలు ఇచ్చారనిఅన్నారు. మహిళ బిల్లు మీద కనీసం ఏమీ మాట్లాడలేదు. మహిళ బిల్లులో ఓబీసీ సబ్ కోటా పెట్టాలి. జనగణనలో ఇళ్ల లెక్క అయిపోయింది. ఇక జన గణన ఉంటుంది. అందుకే కచ్చితంగా వాటిలో ఓబీసీ కాలం పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కులం తో పాటు ఉపకులం, సామాజిక స్థితిగుతులను పరిగణలోకి తీసుకోవాలి. బీసీ రిజర్వేషన్ల కోసం మేము చేసిన రైల్ రైకో కారణంగా ఇవ్వాళ కోర్టుకు వెళ్తున్నాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం న్యాయబద్ధమైన డిమాండ్ ను మేము చేస్తూనే ఉన్నామని అన్నారు. కృష్ణా నది 3 వందల కిలోమీటర్లు పారుతున్న సరే మహబూబ్ నగర్ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు మాత్రం జాతీయ హోదా ఇచ్చారు. మనకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి మాట్లాడాలి. ప్రధానికి జాతీయ హోదా కోసం లెటర్ రాయాలి. మనకు జాతీయ హోదా కోసం పట్టుపట్టాలి. పుష్కరాల నాటికి పోలవరం పూర్తి కావాలంటూ కేంద్ర ఇరిగేషన్ మంత్రి వద్దకు చంద్రబాబు వెళ్లారు. మీ గురువు ని చూసైన రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ వద్దకు ఐదుసార్లు ఆయన వెళ్లారు. పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. కానీ మీరు మాత్రం ఒక్కసారి కూడా పాలమూరు ప్రాజెక్ట్ వద్దకు వెళ్లలేదు. రివ్యూ చేయలేదు. మాట్లాడితే నల్లమల్ల పులిని అని చెప్పుకునే మీ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. పవర్ ప్రాజెక్ట్ అయిన శ్రీశైలం లో కూడా 331 టీఎంసీలు వాడుకునేలా ఆంధ్రావాళ్లు వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. గోదావరిలో 964 టీఎంసీల నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ మనం 220 టీఎంసీలు మాత్రమే వాడుకున్నాం. దీన్ని బట్టే నీళ్ల విషయంలో ఆంధ్రావాళ్లతో పోల్చుకుంటే మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ప్రాజెక్ట్ వద్ద మూడు అల్టర్ నేట్ లు పెట్టుకున్నారు. సుంకేశులను బారాజ్ చేసుకున్నారు. చెన్నై కి నీళ్లు అని చెప్పి అక్కడకు వెళ్లే కాలువలను డబుల్ చేసుకున్నారు. శ్రీశైలంలో బురద నీళ్లను కూడా తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకున్నారు. కానీ మనం లక్షా 89 వేల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖర్చు చేశాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారీగా ఖర్చు చేస్తోంది.

# తెలంగాణలో స్వీపర్ కు 2 లక్షలు..

## ఒక్కో పోస్టుకు 800 మంది దరఖాస్తు



**హైదరాబాద్, మే 13:** డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, సాఫ్ట్‌వేర్ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి, నెలకు ముప్పై వేల జీతం కోసం నానా తంటాలు పడే కుర్రాళ్లకు ఈ వార్త వింటే గుండె ఆగుతుందేమో. ఈ వార్త విన్న తర్వాత రాష్ట్రంలోని నిరుద్యోగులంతా రెజ్యూమ్ లో స్కిల్స్ వద్ద 'జావా, పైథాన్' తీసేసి 'స్వీపింగ్, క్లీనింగ్' అని మార్చుకునే పనిలో పడుతారు కావచ్చు. ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కలలో కూడా ఊహించని ఈ వేతనాల మాయాజాలం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ ఒక స్వీపర్ జీతం నెలకు ఎంత ఉంటుంది ప్రభుత్వ రంగ సంస్థనా.. ప్రైవేట్ సెక్టారా.. రెడింటికీ తేడా ఉంటుంది.. ప్రభుత్వ రంగమే అయినా ఎంత ఉంటుంది.. మా అంటే రూ. 10వేలు, ఈ కాలంలో పది వేల పనే లేదు.. సరే.. రూ. 20 నుంచి రూ. 30 వేల వరకు ఒకే.. కానీ ఇక్కడ అంత కాదు ఏకంగా రూ. 2 లక్షలు అంటే ఆశ్చర్యపోవాల్సిందే. మన దేశంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జీతాల కంటే కూడా ఇవి ఎక్కువగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఇటీవల జరిగిన 16వ ఆర్థిక సంఘం రివ్యూ మీటింగ్‌లో ఈ ఆసక్తికరమైన నిజాలను వెల్లడించారుతెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో భారీ మార్పులు వచ్చాయి. ముఖ్యంగా విద్యుత్ రంగ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో వేతనాలు ఇతర శాఖల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. ఎవరికి ఎంత జీతం? రివ్యూ మీటింగ్‌లో వెల్లడైన వివరాల ప్రకారం.. సుమారు 20-30 ఏళ్ల సర్వీస్ ఉన్న సీనియర్ క్లాస్-4 ఉద్యోగులు (స్వీపర్లు, అటెండర్లు) నెలకు రూ. 2 లక్షల వరకు జీతం అందుకుంటున్నారు. పవర్ యుటిలిటీస్‌లో పనిచేసే చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారుల వేతనం నెలకు ఏకంగా రూ. 7 లక్షల వరకు ఉంది. జీహెచ్ఎంసీ వంటి సంస్థల్లోని రెగ్యులర్ శానిటేషన్ వర్కర్లు కూడా సుమారు రూ. 70,000 నుంచి రూ. లక్ష వరకు సంపాదిస్తున్నారు. ఇంత జీతాలకు కారణం.. ఈ శాఖలో వేతనాలు ఇంత భారీగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకోసారి పీఆర్సీ అమలు జరుగుతుంటే, విద్యుత్ శాఖలో ప్రతి నాలుగేళ్లకోసారి వేతన సవరణ జరుగుతుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జరిగిన వరుస వేతన సవరణలు, డీఏ (ఋూ) పెరుగుదలలు ఈ జీతాలను ఐఏఎస్ అధికారుల వేతనాల కంటే పైకి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సగటు వయస్సు 50 ఏళ్లు ఉండటం వల్ల, సుదీర్ఘ సర్వీసులో వారికి వచ్చిన ఇంక్రిమెంట్లు జీతాలను ఈ స్థాయికి చేర్చాయి. జీతాల పెరుగుదల వల్ల రాష్ట్ర ఖజానాపై ఒత్తిడి పెరుగుతోందని సీఎస్ రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు నెలకు జీతాలు, పెన్షన్ల కోసం రూ. 1,500 కోట్లు ఖర్చు అయ్యేది, ప్రస్తుతం అది రూ. 6,000 కోట్లకు చేరింది. గత పదేళ్లలో రాష్ట్రం చేసిన మొత్తం రూ. 15 లక్షల కోట్ల వ్యయంలో దాదాపు రూ. 12 లక్షల కోట్లు కేవలం జీతాలు, పెన్షన్లు, అప్పుల చెల్లింపులకే ఖర్చయ్యాయి. ఇంత భారీ వేతనాలు ఉండడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన క్రేజ్ పెరిగింది. ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన 563 గ్రూప్-1 పోస్టుల కోసం ఒక్కో పోస్టుకు సగటున 799 మంది అభ్యర్థులు పోటీ పడటం దీనికి నిదర్శనం

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**హైదరాబాద్:** మాదాపూర్ శ్రీ చైతన్య కళాశాలలో ఓ విద్యార్థిని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయ్యప్ప సొసైటీలోని సరస్వతి క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ పూర్తిచేసుకున్న పూజా రెడ్డి ఎగ్జామ్స్ ఒత్తిడి తట్టుకోలేక తన రూమ్ లో ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు తండ్రి ఫిర్యాదు తో మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపిసి చదువుతోంది. నిన్న రాత్రి హాస్టల్లోని మూడో అంతస్తు గది నెంబర్ 305లో సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. నల్గొండ జిల్లాకు చెందిన పూజ రెడ్డి ఇక్కడే ఉంటూ శ్రీ చైతన్య కాలేజీ లో చదుకుంటుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 389 మార్కులు రావడంతో డిప్రెషన్ కు లోనైంది. తన ఇంటి నుండి రెండు రోజులు క్రితం శ్రీ చైతన్య హాస్టల్ కు వచ్చింది. పోస్ట్ మార్టమ్ నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.

# పంట కొనుగోలు చేయడం లేదని ధాన్యం బస్తాలు తగలబెట్టిన రైతులు

**నల్గొండ:** పంట కొనుగోలు చేయడం లేదని రైతులు ధాన్యం బస్తాలు తగలబెట్టారు. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో వారం రోజుల ముందు కాంటా వేసిన ధాన్యం ఎగుమతి చేయడంలేదని ఆరోపించారు. 2,500 క్వింటాళ్ల ధాన్యం ఉంటే 45 రోజులలో కేవలం 600 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేసారని ఆగ్రహంతో ధాన్యం బస్తాలను తగలబెట్టారు.

# బండి భగీరథ్ పై పోస్టర్లు

**హైదరాబాద్:** బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు అంటూ పోస్టర్లు వెలసాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కొడుకు, పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కనిపించడం లేదు.. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్లో తెలియచేయండి అంటూ హైదరాబాద్ వ్యాప్తంగా పోస్టర్లు దర్శనమిచ్చాయి

# స్వామి భక్తికి, అజయశక్తికి నిదర్శనం ఆంజనేయుడు

**ఆయన మార్గం అందరికీ ఆదర్శం కావాలి**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు, ప్రముఖులు**

**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** స్వామి భక్తికి అజయ శక్తికి అద్వితీయమైన సాహసాలకు ప్రతీక ఆంజనేయ స్వామి అని ఆయన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామంలో మంచి నాయకత్వం ఉందని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు ఈ గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రం గా వెలుగొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరి పైన ఆంజనేయస్వామి దయ ఉండాలని ఆ స్వామిని వేడుకున్నానని వెల్లడించారు రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని దైవకార్యాలు మంచి కార్యాలు చేసేటప్పుడు కలిసిమెలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఇంతటి చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమానికి తనకు ఆహ్వానం పలకడం తాను రావడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆధ్యాత్మికతను పెంచే ఆలయాలకు, ప్రార్థన ఆలయాలకు మతాలకు అతీతంగా పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కొత్తూరు



మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ లను ఆయన అభినందించారు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో చేగూరు గ్రామంలో ఒక్కసారిగా అత్యద్భుతమైన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది దంపతులైన కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ లు అన్ని తామై ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులందరికీ కావాల్సిన సదుపాయాలను ఈ దంపతులు సమకూర్చడం విశేషం ఇంత మంచి ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా గ్రామానికి రాజకీయ ప్రముఖులను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి అందరి మన్ననలు పొందారు ఆధ్యాత్మికంగా గ్రామంలో ఎంత మంచి కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరి అభినందనలు



అందుకున్నారు ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలకు ఆస్కారం ఉండదన్నారు తాము ఆహ్వానించినట్లుగానే ప్రతి ఒక్కరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని శివ శంకర్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, మనక సురేష్, కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, మల్లేష్, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, సతీష్ పటేల్, మాజీ ఎంపీపీ కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్**





**రంగారెడ్డి జిల్లా మే 13:( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎం ఈ ఓ మనోహర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ కిరణ్మయి, డి ఈ ఓ సుశింద్రరావు, ఎంపీడీవో బన్సీలాల్, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్ హాజరయ్యారు ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అని గ్రామాల సర్పంచ్, కౌన్సిలర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సి నిరుద్యోగులకు కొనసాగు తున్న ఇంటర్వ్యూలు

**ఎంపిడిఓ సంబంధిత బ్యాంక్ ల ద్వారా లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ**

**వ్యవసాయం రంగంలో సోలార్ పంపు సెట్లు లు డైరీ ఉపాధికి అవకాశాలు**



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎస్సి నిరుద్యోగ యువతి యువకులకు వివిధ రంగాలలో ఇంతకు ముందే దరఖాస్తు చేసుకున్న వారికి ఉపాధి అవకాశాల ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నారు ఈ ఇంటర్వ్యూ లకు కొన్ని బ్యాంక్స్ అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు వీలైనంతవరకు అన్ని బ్యాంకులను పిలిచి ఇంటర్వ్యూలు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంక్స్ ల కాన్వెంట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి ఈ ఆర్థిక సంవత్సరంలోనే వారు ఎంచుకున్న ఉపాధికి ప్రభుత్వం తరపున వారికి పూర్తి ఆర్థిక సహాయం అందిస్తుందని ఎంపిడిఓ వి. ఎల్. అనురాధ మీడియాకు సమాచారం అందించారు.

## అంద చిన్నారులను చూసి చలించిన కలెక్టర్ ప్రియాంక

**కంటి ఆస్పత్రికి తరలించాలని ఆదేశం**




**నారాయణపేట మే 13: స్కై న్యూస్** అందరూ చిన్నారులను అప్యాయంగా పలకరించి నట్టే ఆ పిల్లలను కూడా కలెక్టర్ ప్రియాంక పలకరిం చారు. కానీ ఆ చిన్నారులకు కంటిచూపు లేదని అక్కడు న్న వాళ్లు చెప్పడంతో చలించి పోయి తక్షణమే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని పిలిచి చిన్నారు లకు కంటి చూపు కల్పించేం దుకు హైదరాబాద్ కంటి వైద్య చికిత్స ఆస్పత్రికి తీసు కెళ్లాలని కలెక్టర్ఆదేశించారు. తమ ముగ్గురు పిల్లల దృష్టి లోపశీ పట్ల వెంటనే స్పందిం చిన కలెక్టర్ కు ఆ చిన్నారుల కుటుంబీకులు, కాలనీ వాసు లు మనస్ఫూర్తిగా కృతజ్ఞ తలు తెలిపారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని ఆరో వార్డు పర్యటనలో కలెక్టర్ చొరవతో ముగ్గురు చిన్నారులకు కంటి చూపు కోసం హైదరాబాద్ ఆస్పత్రికి రెఫర్ చేయడం జరుగు తుందని ఆరోగ్య శాఖ అధికా రి జయ చంద్రమోహన్ తెలిపారు.

## శ్రీ విరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులో శ్రీ విరాంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్థంభం, శివలింగం, గణపతి, నవగ్రహాలు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఈరోజు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో అశోక్ గౌడ్, నర్సింహగౌడ్, రాజు, సత్యం తదితర ప్రముఖులు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు శ్రీ విరాంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన అన్నారు గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు భక్తుల గోవింద నామస్మరణల మధ్య కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.

## సీఎం సహాయనిధి చెక్కును అందించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగునూరి బస్వం



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 7వ వార్డు కు చెందిన జ్యోతి కి సీఎం సహాయనిది నుంచి మంజూరైన చెక్కును స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేసిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ఈ కార్యక్రమంలో 7వార్డు కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, దిలీప్, పెంటయ్య, మురళి మోహన్ (అప్పి), సాదిక్, ముబారక్ అలీఖాన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**కలెక్టర్ ప్రియాంక**

**నారాయణపేట మే 13:( స్కై న్యూస్):**పారిశుద్ధ్యం, తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పుర వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం ఉదయం కలెక్టర్ జిల్లా కేంద్ర మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరో వార్డులో కొనసాగుతున్న పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ ను చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా వార్డు పరిధిలో గల బీసీ కాలనీ లో పర్యటించిన కలెక్టర్ అక్కడి ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకు న్నారు. వార్డు వాసుల సమ స్యలపై ఆమె సానుకూలంగా స్పందించారు. తమకు మరు గుదొడ్లు లేవని పలువురు మహిళలు కలెక్టర్ కు విన్న వించడంతో స్పందించిన ఆమె స్వచ్ఛ భరత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపించి అనుమతి తీసు కోవాలని మున్సిపల్ అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్ శంకర్, ఇంజినీర్ మహేష్, మున్సిపాలిటీ కి చెందిన జవాన్లు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాలఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మొగ్దుంపూర్ - జక్లేర్ బస్సు పునః ప్రారంభించాలని వినతి



**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)**నారాయణ పేట డిపో నుండి మొగ్ధంపూర్ - జక్లేర్ బస్సు పునః ప్రారంభించాలని నారాయణ పేట డిపో మేనేజర్ కు సామజిక కార్యకర్త హెచ్. నర్సింహా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నో సంవత్సరాల నుండి ప్రయాణికుల కోసం వస్తున్న బస్సు 15 రోజుల నుండి బంద్ కావడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని డి యం కు తెలిపారు. ఈ రూట్ లో కేవలం ఒక బస్సు ఉదయం 6 గంటలకు, 11 గంటల సమయం లో ఉండడం వలన ప్రయాణికులు, జిల్లా కేంద్రంలో వివిధ పోటీ పరీక్షలకు వచ్చే విద్యార్థులకు, హాస్పిటల్స్ లో పని చేసే వారికి, వివిధ రకాల ప్రైవేట్ ఉద్యోగాలు చేసే వారికి సరి అయిన సమయంలో బస్సులు లేక కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు జక్లేర్ నుండి సాయంత్రం 4:45 గంటలకు నారాయణ పేట నుండి బయలు దేరడం వలన ప్రయాణికులకు సౌకర్యం ఉండేది అని వివరించారు. అందరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ బస్సు పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదు...

**నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**

**రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు..**

**జోగులాంబ గద్వాల, మే 13(స్కై న్యూస్):**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదని, రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం, ప్యాడీ లోడ్లు వెళ్లినా ఎంట్రీలు నమోదు చేయకపోవడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో రైతుల వివరాలు, వాహనాల సమాచారం, ధాన్యం రాకపోకల వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్ నిర్లక్ష్యంగా నిర్వహించడం తీవ్ర తప్పిదమని పేర్కొన్నారు. కేంద్రంలో ప్యాడీ క్లీనర్ లేకపోవడంపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యాడీ శుభ్రపరచకుండా మిల్లులకు పంపితే రైతులకు నష్టం జరుగుతుందని, మిల్లర్లు కూడా అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. శుభ్రపరిచిన ధాన్యమే మిల్లులకు పంపించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుపై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈఓలు కేవలం తేమ శాతం పరిశీలించి వెళ్లిపోవడం సరికాదని, సెంటర్‌లోకి వచ్చే మరియు బయటకు వెళ్లే ధాన్యాన్ని పర్యవేక్షించడం, రిజిస్టర్లు పరిశీలించడం వారి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయ శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పర్యవేక్షణ లోపాలు కొనసాగితే



కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్యాబ్ ఎంట్రీలు చేయకుండా ధాన్యం తరలించడం వల్ల రైతులకు చెల్లింపుల్లో సమస్యలు వస్తాయన్నారు. ప్రతి లోడ్‌కు వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంలో మహిళా సంఘ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ, కేంద్ర నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని కొందరు రైతులు అధిక ధరల కోసం ప్రైవేటుగా ఇతర ప్రాంతాలకు ధాన్యం తరలిస్తున్న విషయాన్ని కూడా సమీక్షించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సమర్థంగా పనిచేస్తే రైతులు బయటకు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, తహసిల్దార్ నందిని, ఏఈఓ రోహిత్, తదితరులున్నారు.

## అప్పుడు ఒప్పు...ఇప్పుడు తప్పా..?

**కాంగ్రెస్ విమర్శలు నీతి బాహ్యమైనవి**

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ**

**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)** ప్రధాని నరేంద్రమోడీ పొదుపు పాటించమని దేశ ప్రజలకు పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులు నీతి బాహ్యమైనవి విమర్శలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో మండిపడ్డారు. 2013లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి చిదంబరం రూపాయి బలహీన పడకుండా ఉండాలంటే బంగారం ఎవరు కొనొద్దని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తే ఆనాడు కాంగ్రెస్ నాయకులకు ఒప్పు గా కనిపించిందని విమర్శించారు. నాడు ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడున్న విపత్కర పరిస్థితులు అప్పుడు లేవని అయినా బంగారం కొనొద్దంటే ఒప్పుకున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడీ పిలుపును తప్పుపట్టడం రాజకీయం కాదా



అని ప్రశ్నించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి ఉందని అయినా ప్రధాని కేవలం ఒక్క ఏడాది పాటు బంగారం కొనొద్దని, ఇంధన పొదుపు పాటించాలని దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం కోసమేనని అన్నారు. కానీ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ను ప్రజలు ఛీత్కరించినా రాజకీయాలే తప్ప దేశ ఉన్నతి పట్టని కాంగ్రెస్ నాయకులు తప్పు పడుతూనే ఉంటారని అన్నారు. కానీ తాను చెప్పడమే కాకుండా స్వతహాగా ప్రధాని నరేంద్రమోడీ కాన్వాయ్ నీ సగానికి తగ్గించుకుని పొదుపు పాటిస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇకనైనా విమర్శలు మాని దేశ హితం కోసం పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

# ప్రశ్నాపత్ర లీకేజీకి కేంద్రం బాధ్యత వహించాలి....

**ఎన్ టి ఏ ను రద్దు చేయాలి**

**నాగర్ కర్నూల్ మే 13 (స్కై న్యూస్)** నీటి ప్రశ్నాపత్రం లీకేజీ అంశానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ లు డిమాండ్ చేశారు బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రేయింబవళ్లు ఎంతో కష్టపడి పరీక్షలకు ఎదుర్కొంటే కేంద్ర ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాట మాడే విధంగా ప్రశ్నాపత్రం లీకేజీ తో విద్యార్థుల ఆశలలో నీళ్లు చల్లారని పరీక్ష రద్దు చేయడంతో అనేకమంది అయోమయంలో పడ్డరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్ల 2024లో ప్రశ్నాపత్రం లీకేజ్ అయినది మరియు ప్రస్తుతం లీకేజీ కావడం వారి అసలు మధ్యతను తెలియజేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్యం వల్లే ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నాయని దాదాపు 23 లక్షల మంది పరీక్షలు రాసిన విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షల రద్దు వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్రాల అధికారాన్ని కాదని బలవంతంగా నీట్ పరీక్షను రుద్దడం రాజ్యాంగ విరుద్ధమని హెచ్చరించారు. ఎల్ తీయను రద్దుచేసి నీట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ కురుమయ్య రామకృష్ణ వెంకటేష్ శివరాం వంశీ తదితరులు పాల్గొన్నారు




# బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి...

**- నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేయాలి**
**- పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య డిమాండ్**

**జోగులాంబ గద్వాల, మే 13 (స్కై న్యూస్):** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ఇలాంటి కేసులో పేదొడు అయ్యిఉంటే పోలీసులు నిమిషాల్లో అరెస్ట్ చేసేవారని కేంద్రమంత్రి కొడుకు అయినందువల్ల పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా కనబడుతుందని,బండి భగీరతను వెంటనే అరెస్టు చేయాలని పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు, దానయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ బాలికను వేధించి బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు అనుసరిస్తున్న తీరు సరి అయింది కాదన్నారు. నిందితుడు గతంలో సైతం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం విద్యార్థులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం వంటి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి బిజెపి నాయకులు మరిచిపోరాదన్నారు. నిరంతరం దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి నాయకులు కేంద్రమంత్రి కుమారుడి ఘటనపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకుఒక న్యాయం పేదలకు ఒక న్యాయము ఉంటుందా అని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యనిపై చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుంటే విషయాన్ని పక్కదోవ పట్టించడానికి దేశం గురించి ధర్మం గురించి నీతులు వల్లించడం వగల ఏడ్పులు ఏడవడం బిజెపి నాయకులకే చెల్లిందన్నారు. కేంద్రమంత్రి కుమారుడు తప్పు చేయనప్పుడు బాధిత కుటుంబానికి డబ్బులు ఎందుకు చెల్లించారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దేశంలో ప్రతిపక్షపాలిత రాష్ట్రాలలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు రోడ్డుమీదికి వచ్చే బిజెపి మహిళ సంఘాల నాయకులు సైతం నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఘటనపై విచారణ చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే ఘటన పై సమగ్ర విచారణ జరిపించి చట్ట పరమైన చర్య తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. జమ్మిచేడు కార్తీక్, కోళ్ల అంజి, దొరబాబు, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.




# ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు...

**మాజీ జెడ్పీటిసి కొండా మణెమ్మ నాగేష్.**



**నాగర్ కర్నూల్ మే 13( స్కై న్యూస్)** సొంత ఇంటి కలలు సాకారం చేసుకునేందుకు ప్రతి అర్హుడైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పథకం అందిస్తుందని మాజీ జడ్పీటిసి కొండా మణెమ్మ నాగేష్ అన్నారు మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో లబ్ధిదారులు చిన్నమ్మ కురుమయ్య ల ఆహ్వానం మేరకు పాల్గొని వారిని అభినందించారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడత మంజూరైన ఇంటి లబ్ధిదారులు 80% గృహాలను పూర్తి చేసుకోవడం జరిగిందని మిగిలిన వారు కూడా త్వరలోనే పూర్తి చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో భాగంగానే రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. త్వరలో రెండో విడత దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాయకత్వంలో అన్ని సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొడ్ల కరుణాకర్ రెడ్డి రామ్ రెడ్డి గణేష్ చేన్నా రాయుడు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బైపాస్ రోడ్డు పై మళ్ళీ ప్రమాదం

**లారీ బీభత్సం, కారు, రెండు ద్విచక్ర వాహనాలు సైతం ధ్వంసం**
**ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బైపాస్ కేశంపేట్ రోడ్ చౌరస్తా**
**మరోసారి స్పష్టంగా కనిపిస్తున్న ఫ్లైఓవర్ సమస్య**
**పాలకులు, అధికారులు ప్రసంగాలు తప్ప చర్యలు తీసుకోరా?**
**వాహనదారులు, ప్రజల డిమాండ్**



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్ రోడ్డులోని కేశంపేట్ చౌరస్తా వద్ద ఉదయం భారీ ప్రమాదం తృటిలో తప్పింది హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ భారీ లారీ ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో అధిక వేగంతో అదుపుతప్పి ముందుగా ఓ కారును ఢీకొట్టి అనంతరం డివైడర్‌ను ఢీకొట్టింది ఆ తర్వాత అక్కడే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి ప్రమాద సమయంలో అక్కడ ఐస్‌క్రీమ్ విక్రయానికి వచ్చిన ద్విచక్ర వాహనం సహా మరో బైక్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది ఈ ఘటనలో కొంతమంది గాయపడినప్పటికీ ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది ఘటన స్థలంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు లారీ వేగం మరింత ఎక్కువగా ఉండి ఉంటే పెద్ద విషాదం జరిగేది అని స్థానికులు తెలిపారు ప్రమాద సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే గాయపడిన వారిని సహాయపడి చికిత్స కోసం తరలించారు ఘటనతో కొంతసేపు బైపాస్ రోడ్డుపై




ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కేశంపేట్ బైపాస్ చౌరస్తా ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందంటూ వాహనదారులు వాపుతున్నారు ప్రతిరోజూ వాహనాలు ఢీకొనడం ప్రజలు గాయపడటం వాహనాలు ధ్వంసం కావడం సాధారణమైందని వాహనదారులు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు ప్రసంగాలకు తప్ప పనులకు కాదనేది మరోసారి స్పష్టంగా కనిపిస్తుందని వాహనదారులు,ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి దీనికి తోడు అధికారుల చర్యలు కూడా అంతత మాత్రమే అనేలా అనిపించకమానదు ఏదైనా భారీ ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హల్చల్ చేస్తారు చూస్తాం చేద్దాం అనడం పరిపాటిగా మారిందనే చెప్పుకోవచ్చు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్న కారణంగా ట్రాఫిక్ ఒత్తిడి పెరిగి ప్రమాదాలు అధికమవుతున్నాయి వెంటనే ఫ్లైఓవర్ పనులను పూర్తి చేసి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని స్థానికులు వాహనదారులు డిమాండ్ చేస్తూన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక దృష్టి





**విద్య ద్వారానే సమాజాభివృద్ధి**

**నాగర్ కర్నూల్ మే 13 (స్కై న్యూస్)** విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తుందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విద్యా వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో పాటు ఎమ్మెల్సీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా అంగన్వాడి కేంద్రం మొదలుకొని ఉన్నత విశ్వవిద్యాలయాల వరకు ముందుకు సాగుతున్నట్లు వివరించారు. విద్య ద్వారానే కుటుంబం ఆర్థిక ప్రయోజనం పొందడంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుందని అలాంటి గ్రామాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక దృష్టి ఉంటుందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించి నూతన భవన నిర్మాణాలు పాఠశాలలకు రహదారులు నిర్మించడంతోపాటు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు దిశా దశను నిర్దేశించి ఉత్తములుగా తీర్చిదిద్దాలని కోరారు గ్రామాలలో తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల ఆకర్షణలో పడి ఆర్థికంగా దెబ్బ తినవద్దని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో ఆర్థికంగా ఉద్యోగ పరంగా ఎదిగారని వివరించాడు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన బోధనను అందించేందుకు మౌలిక వసతులు కల్పనతో పాటు డిజిటల్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల నాయకులు పాఠశాలల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు స్థానిక పాఠశాలలను ఎప్పటికప్పుడు సందర్శించి విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల బోధన పాఠశాలల పరిశుభ్రత తాగునీటి సదుపాయం మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించాలని కోరారు సమావేశంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థలు కూడా గ్రామీణ విద్యాభివృద్ధికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఇష్టంతో అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం అసాధ్యమేమీ కాదని అన్నారు విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పాఠ్యపుస్తకాల పంపిణీ తో పాటు నోటు పుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులు అందిస్తున్నామని అదేవిధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే రెండవ స్థానం సాధించడం జరిగిందని వివరించారు. తో పాటు మండల విద్యాధికారి కురుమయ్య సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్ వెంకటేశ్వర్ల శెట్టి తోపాటు మండల విద్యాశాఖ అధికారులు పలురు సర్పంచులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# భూ సేకరణకు రైతులు సహకరించాలి..




**మూడింతల పరిహారం చెల్లిస్తాం.**
**సత్వరమే పరిహారం చెల్లించాలి.**
**మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**వనపర్తి మే 13 (స్కైన్యూస్)** సింగోటం గోపాల్ దీన్నే లింకు కెనాల్ పనులను వేగవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లాలోని వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో భూ బాధితులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమావేశం నిర్వహించి ప్రాజెక్టు పనులకు అంతరాయం లేకుండా రైతులు సహకరించాలని భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మూడింతల పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. సత్వరమే పరిహారం చెల్లించేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎకరాకు 11.50 లక్షల రూపాయల పరిహారాన్ని అందిస్తామని వివరించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మార్కెటు విలువ 1,87,500 తక్కువగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేయడంతో మంత్రి స్పందించి హామీ ఇచ్చారు. సాధారణ పట్టాదారులతో పాటు అసైన్డ్ పట్టాలు కలిగిన రైతులకు కూడా పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల చిన్నంబావి మండలాలలో సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదని సమస్యను పరిష్కరించేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కెనాల్ నిర్మాణానికి 305.23 ఎకరాల భూమిని సేకరించవలసి వస్తుందని వివరించారు ఈ సమావేశంలో జిల్లా భూ సేకరణ స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి ఆర్డీవో సుబ్రహ్మణ్యం బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి తూముకుంట సర్పంచి రామన్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్, కౌన్సిలర్ లకు వర్క్ షాప్



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యావారోత్సవాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో (చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాబాద్, నవాబుపేట్) మండలంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచ్ లకు, మున్సిపాలిటీ కౌన్సిలర్లకు ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను, సౌకర్యాలను గుర్తు చేసారు అదేవిదంగా ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రవేశపెట్టి వారికీ కావాల్సిన సదుపాయాలను అందిస్తుంది అని తెలియజేశారు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సుశీందర్ రావు మాట్లాడుతూ సర్పంచ్ లు కౌన్సిలర్ లు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్ చైర్మన్ సానియా దర్శన్, శంకర్పల్లి చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ చేవెళ్ల ఆర్డిఓ, ఎంపీడీఓ లు , ఎం ఆర్ ఓ లు, అన్ని మండలాల ఎం ఈ ఓ లు, అన్ని మండలాల సి ఆర్ పి లు, పాల్గొన్నారు

# మణికంత వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంత వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని సన్మానించారు ఈ కార్యక్రమంలో జంగ నర్సింలు కుమార్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# బడి బయట పిల్లలు లేని జిల్లాగా మార్చుదాం

**కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)**నారాయణ పేట జిల్లాను బడి బయట ( డ్రాఫ్ అవుట్) పిల్లలు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య కోసం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి అందరం బాధ్యత తీసుకుందాం అని ఆమె సూచించారు. జిల్లాలో ని ఏ ఒక్క గ్రామంలో కూడా బడి బయట పిల్లలు ఉండరా దని, బడి ఈడు పిల్లలు బడి లోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచ రణ లో భాగంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బుధవా రం జిల్లా కేంద్రానికి సమీపం లోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నారాయణ పేట నియోజక వర్గం, కొడంగ ల్ పార్ట్ సర్పంచులు, కౌన్సిల ర్ల కు విద్యాశాఖ లో అమల వుతున్న కార్యక్రమాలపై అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమానికి ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ నెల 11 నుంచి విద్యా శాఖా వారోత్సవాలు నిర్వహిస్తోంద ని, ఇటీవలే ఎల్. బీ స్టేడియం లో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వ ర్యంలో కార్యక్రమం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ వారోత్సవాలలో భాగంగానే మన జిల్లాలో సర్పంచులు, కౌన్సిలర్ల కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఆమె తెలి పారు. గ్రామ స్థాయిలో సర్పంచుల భూమిక ముఖ్య మని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు తమ తమ గ్రామానికి ఏం అవసర మో ఈపాటికే తెలిసి ఉంటుందన్నారు. గ్రామాల లో ఉన్న సమస్యలు, ప్రభు త్వం నుంచి వస్తున్న నిధుల గురించి కూడా కొంత అవగా హన వచ్చి ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామ లలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ల ద్వారా ఏం పథకాలు వస్తున్నాయి?. అవి ఎంత వరకు అమలు అవుతున్నా యని?. అందులో మన పాత్ర ఏమిటని సర్పంచులు, కౌన్సిలర్లు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించా రు. కార్యక్రమానికి వచ్చిన సర్పంచులలో ఎక్కువ మంది మహిళలు ఉండటం ఒక మహిళగా తనకు ఎంతో ఆనందం గా ఉందని అందరి కీ అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పాఠశాలలను బాగు చేయాలంటే ప్రతీ విద్యార్థి పాఠశాలలోనే ఉండాలన్నారు.అందుకు సర్పంచులు సహకారం ఎంతో అవసరం అన్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఉండే బడి ఈడు పిల్లలంద రూ బడిలోనే ఉండాలని, డ్రాప్ అవుట్ జీరో ఉండాల ని, అందుకు సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం జిల్లాలో డ్రాప్ డ్రాప్ అవుట్ పిల్లల జాబితా, ఎంత మంది పిల్లలు బడికి వెళు తున్నారు.? ఇంకా ఎంత మంది పాఠశాల కు వెళ్లకుండా ఉన్నారనే వివరాలను నివేదికను విద్యా శాఖ తయారు చేస్తోందని ఆమె చెప్పారు. ఏ గ్రామంలో అయితే వంద శాతం పిల్లలు బడికి వెళ్తున్నారో ! వారిని బడికి వెళ్లేలా చేసిన సర్పం చులకు ప్రభుత్వం ద్వారా సన్మానం చేయించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా సర్పంచులు తమ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలను ప్రతీ వారం సందర్శించాలని, పాఠశాలల్లోనే విద్యార్థులతో కలిసి భోజనం కూడా చేయా లని అలా చేస్తే వంట ఏజెన్సీ నిర్వాహకులకు కొంత భయం ఉంటుందని, నాణ్యతా ప్రమాణాలు పాటించడం జరుగుతుందనీ ఆమె తెలి పారు. అన్నీ అధికారులే చేయలేరని, కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు త్రీ లేయర్స్ ఉంటాయని, గ్రామ స్థాయిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని ఆమె తెలిపారు. గ్రామాలలో అంగన్ వాడిలు, పాఠశాలల సమస్యల పట్ల తన వద్దకు వస్తే అవసరమై నవన్ని సమకూర్చేందుకు సిద్ధంగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, స్థానిక పురపాలిక చైర్ పర్స న్ కొండా శ్వేతా సత్య యాద వ్, వైస్ చైర్ పర్సన్ మంజుల మద్దూరు పుర చైర్ పర్సన్ సరస్వతి, ఆయా మండలాల ఎంఈవో లు, గ్రామాల సర్పం చులు, సెక్టోరియల్ అధికా రులు రాజేందర్ కుమార్, నాగార్జున రెడ్డి, విద్యాసాగ ర్, డీపీ ఆర్వో రషీద్, తపస్ నాయకులు షేర్ కృష్ణా రెడ్డి, నర్సింహ, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్దన్ రెడ్డి, విద్యా శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్, గోపాల్, సర్పంచులు గీత వీరేశం, బుగ్గ కృష్ణయ్య, కృష్ణవేణి నరేందర్, వెంకటయ్య, మాజీ సర్పంచులు మల్లయ్య, చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ హన్య నాయక్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, జమాల్ ఖాన్, వాహబ్, మైను, రమేష్, దశరథ్, నరసింహా యాదవ్, కృష్ణ, శివశంకర్, బాలాజీ, నర్సింలు, ఫిరోజ్, రవీందర్ నాయక్, బాలరాజు, లింగం యాదవ్, రవి నాయక్, బీఖ్ నాథ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేట యార్డులో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవా రం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధ్యానం కొనుగోళ్ల వివరాలను అడిగి తెలుసు కున్నారు.ధ్యానం తేమశాతం పరిశీలించారు. మంగళ వారం వరకు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను మిల్లలకు తరలించడం జరిగిందని, ఇప్పటి వరకు 90 మంది రైతులతో కొను గోలు చేసిన ధాన్యానికి గాను 74 మంది రైతులకు వారి వారి ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరిగిందని, మిగ తా రైతులకు కూడా ట్యాబ్ ఎంట్రీ చేసి ధాన్యం డబ్బుల ను వారి ఖాతాల్లో వేస్తామని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ సైదులు, మెప్మా సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం

**సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య హాజరు**



**రంగారెడ్డి జిల్లా మే 13:( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా చింతపట్ల గ్రామంలో యాచారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు ఈనెల 15న కామ్రేడ్ బ్రహ్మయ్య సంస్కరణ సభ స్తూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన**





**సుజాతనగర్ మే 13( స్కై న్యూస్):** నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష 92.08 శాతం హాజరు



**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా మంగళవా రం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్--2026) పరీక్ష నారాయణపేట జిల్లాలో బుధవారం ప్రశాంత వాతా వరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రీనివా సులు తెలిపారు.జిల్లాలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో పరీక్షనిర్వహించబడిందన్నారు. వీటిలో నారాయణ పేటలో 3 కేంద్రాలు, కొస్గిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం కేటాయించిన సామర్థ్యం 1330 కాగా, అందులో 1225 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారని, 105 మంది గైర్హాజరైనట్లు తెలిపా రు. మొత్తం హాజరు శాతం 92.08గా నమోదైందన్నారు.కేంద్రాల వారీగా హాజరు వివరాలు:గవర్నమెంట్ ఇంజినీరింగ్ కళాశాల, కొస్గి కేటాయించిన 300 మందికి 285 హాజరయ్యారు.15 మంది గైర్హాజరు అయ్యారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, కొస్గి కేంద్రంలో 173 మందికి గాను 159 మంది హాజరు కాగా13 మంది గైర్హాజరు అయ్యారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, నారాయణపేట లో 240 మందికి గాను 223మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరు అయ్యారు.బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ నారాయణపేటలో 217 మందికి గాను 199 మంది హాజరు కాగా 18 మంది గైర్హాజరు అయ్యారు.చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కాలేజీ నారాయణపేట లో 400 మందికి గాను 374 మంది హాజరు కాగా 26 మంది గైర్హాజరు అయ్యారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లాఅధికారులు, కేంద్రాధిపతులు, ఇన్విజిలే టర్లు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పరీక్షను ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు శ్రీనివాసులు తెలిపారు.

## పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికై ఒక లక్ష ముప్పై వేల రూపాయలను అందించిన ప్రముఖ సామాజిక సేవకులు టి.జె.విశ్వేశ్వర్



**దేవరకద్ర ఆత్మకూర్ మే 13 (స్కై న్యూస్);** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోనీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయ అభివృద్ధికై,ప్రముఖ సామాజిక సేవకులు,సహృదయులు,నిరాడంబరులు,శ్రీ వాణి హై స్కూల్ అడ్వైజర్ టి.జె.విశ్వేశ్వర్ ఒక లక్ష ముప్పై వేయిల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారికి,వారి కుటుంబంపై ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని,ఆలయ కమిటీ సభ్యులు ఆ పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు.

# సరస్వతీ నిలయంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

**విద్యాభివృద్ధిలో రాజీపడబోమన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి**

**పిల్లల భవిష్యత్తుకు విప్లవాత్మక మార్పులు తెస్తున్నట్లు వెల్లడి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**విద్యావారోత్సవాల్లో భాగంగా ప్రజాప్రతినిధులతో చర్చావేదిక**

**విద్యాకాంతులు విరాజిల్లేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని**

**విద్యారంగాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటించారు**








**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రూ. 3.35 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘనస్వాగతం పలికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ దశాబ్దకాలంగా జూనియర్, డిగ్రీ కళాశాల తరగతులు ఒకే చోట షిఫ్ట్ ల వారీగా జరుగుతుండగా అనేక అవస్థలకు గురయ్యామని ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో తమ కష్టాలు తీరిపోయాయని వారు అన్నారు నూతనంగా నిర్మించిన తరగతి గదులు, ల్యాబ్ లు, ఇతర సదుపాయాలు క్రీడాప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు పాలకుల నిర్లక్ష్యధోరణి కారణంగా పదేళ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందనటానికి ఈ డిగ్రీ కళాశాల నిర్మాణతీరే నిదర్శనంగా మల్ రెడ్డి పేర్కొన్నారు దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యారంగాభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే ఆరుట్లలో పబ్లిక్ స్కూల్, నియోజకవర్గానికో యంగిండియా స్కూల్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలాంటి వాటి ఏర్పాటుతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు భవిష్యత్తు తెలంగాణ నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఆ దిశగానే ఆధునికమార్పులకనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చి, కార్పొరేట్ ను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా హాల్ టికెట్లు అందజేశారు

**గురుకుల విద్యా పీఠ్ లో ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్ లో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనగా విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజాప్రతినిధుల పాత్ర తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన గురించి ఎమ్మెల్యే వారికి వివరించారు బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలన, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు ఉత్తమ ఫలితాలు ఆధునిక ప్రపంచంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు భోదనతీరు అప్డేట్ కావటంలాంటి అంశాలను విద్యానిపుణులు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో చర్చించారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం కు విద్యుత్ సౌకర్యం కల్పించాలి....



**నాగర్ కర్నూల్ మే 13 (స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఫినిషింగ్ పనులు పూర్తి చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన అధికారి చంద్రశేఖర్ కు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుచేసిన విగ్రహానికి దక్షిణ గ్రిల్స్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహానికి రంగులు వేయకపోవడం వలన మసకలు మరకలు కనిపిస్తున్నాయని వెంటనే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ఆత్మగౌరవం కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో కొట్ర మల్లికార్జున్ రాములు చంద్రయ్య కృష్ణుడు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

వార్తాతరంగాలు

గురువారం 14 మే 2026

# దళిత రత్న అవార్డు అందుకున్న రత్నకుమారి...

**అవార్డు అందించిన దాసరి కేశవులు**

**కరోనా మహమ్మారి సమయంలో పేదలకు అందించిన సేవలే..**



**కొత్తగూడెం మే 13( స్కై న్యూస్):**ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో తనకు ఏమైనా పరవాలేదు అనుకోని వేలాదిమంది ప్రజలకు తన వంతు కర్తవ్యం గా భావించి సేవలు అందించిన కరిశ రత్నకుమారి కి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. మంగళవారం అంబేద్కర్ సంఘాల జాతీయ లీగల్ అడ్వైజర్ దాసరి చెన్నకేశవులు చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. సేవే లక్ష్యం అనుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు కర్తవ్యం గా సేవలందిస్తూ సమాజానికి చేయూతనిస్తూ సామాజిక చైతన్యం కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రత్నకుమారి . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సమాజసేవ లక్ష్యంగా పనిచేసిన కొంతమందిని దళిత రత్న అవార్డును ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రమంలోనే సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న యన్, యవ్,ఐ,డబ్లూ మహిళా సమాఖ్య నాయకురాలుగా పనిచేస్తూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన రత్నకుమారికీ దళిత రత్న అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ దళిత రత్న అవార్డుకు తనను ఎంపిక చేయడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ రెండు నాటికి పిఆర్సి అమలు చేయాలి...



**జోగులాంబ గద్వాల మే 13 (స్కై న్యూస్):**జూన్ 2 నాటికి ఉద్యోగుల పిఆర్సీ నివేదికను ప్రభుత్వం తీసుకొని పి.ఆర్.సి అమలు చేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జూన్ 2 నాటికి పి ఆర్ సి రిపోర్ట్ చెప్పించుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ రోజు జూన్ 2 నాడు పీఆర్సి నివేదికను మాజీ ఐఏఎస్ అధికారి శివశంకర్ ద్వారా రిపోర్టు తెప్పించుకుని రిటైర్డ్ఉద్యోగస్తులకు పి ఆర్ సి అమలు చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులు జూన్ 1 నాటికి అమలు అయ్యే విధంగా పంపిణీ జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తమ సంఘం 2.5 లక్షల మంది సభ్యులు గల అతి పెద్ద సంఘమని ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజులలో రూ. 6000 కోట్లు బకాయలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మొదటి ప్రాధాన్యత జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ లలో మొదట రిటైర్డ్ వాళ్లకు టోకెన్ సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ఆర్థిక కార్యదర్శి బిసి రెడ్డి ,అలంపూర్ ఉండవల్లి ఐజ మండల యూనిట్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బండి భగీరథ కేసులో నిజాలు నిగ్గు తేల్చాలి

**నాగురావు నామాజీ డిమాండ్**




**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదు అయిన కేసులో అధికారులు నిజాన్ని నిగ్గు తేల్చాలనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.బుధవారం నారాయణపేట లో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మీడియా ఇంఛార్జి కిరణ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్ లక్ష్యంగా చేసుకుని ఆయనను బద్నాం చేయడం కోసమే ఈ కేసు కుట్ర అని అన్నారు.కానీ ప్రధానంగా ఈ కేసును బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మసిపూసి మారేడుకాయ చేస్తూ ఆందోళనకు దిగడం విడ్డూరమని అన్నారు.వారి రాజకీయ పతనానికి బండి సంజయ్ పై కక్ష తీర్చుకోవాలని రాజకీయ రాద్ధాంతంవచేస్తున్నారని అన్నారు.కానీ బండి సంజయ్ తన కుమారుడిపై వచ్చిన ఆరోపణను నిక్కచ్చిగా దర్యాప్తు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బహిరంగంగా ప్రకటించడం ఆయన నిజాయితీ నిదర్శనం అన్నారు.ఇలా చెప్పే ధైర్యం విపక్షాలకు ఉందా అని సవాల్ చేశారు.కేసు దర్యాప్తులో ఉండగా అరెస్ట్ చేయాలని ఎలా నిరసనలు తెలుపుతారని ప్రశ్నించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నది బిజెపి కాదు పోలీసులు కేంద్రం పరిధిలో లేరు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో నిష్పక్షపాతంగా విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయని అన్నారు.స్థానిక మాజీ ఎమ్మెల్యే బండి భగీరథ ను అరెస్ట్ చేయాలనడం విడ్డూరంగా ఉందని అన్నారు.కానీ రాజకీయ బురద చల్లితే వారే బలికాక తప్పదని హెచ్చరించారు

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నూతన దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**రంగారెడ్డి జిల్లా మే 13: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చెగూర్ గ్రామంలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ మంత్రి మహమూద్ ఆలీ, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి, మాజీ చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ సంతోష విట్టల్, బీఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ, ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోక్సో కేసుపై బీజేపీ మౌనం ఎందుకు..?

**నీట్ పేపర్ లీకేజీలతో యువత భవిష్యత్తును నాశనం చేసిన బిజెపి ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం**



**నారాయణపేట, మే 13: (స్కైన్యూస్)**దేశానికి నీతి, న్యాయం,సంస్కారం గురించి ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకులు. బిజెపి పార్టీ కి చెందిన కేంద్ర మంత్రి బండి. సంజయ్ కుమారుడు బండి.భగీరథ్ మైనర్ బాలిక పై లైంగిక దాడి చేసిన ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్పై నమోదైన పోక్సో కేసు చాలా తీవ్రమైన అంశమని,ఈ కేసుపై బీజేపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. సామాన్య ప్రజలపై ఆరోపణలు వస్తే మీడియా ముందుకు వచ్చి హడావిడి చేసే వారు,ఇప్పుడు మాత్రం నోరు మెదపకపోవడం వారి ద్వంద్వ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు."బేటీ బచావో" అని నినాదాలు ఇచ్చిన బీజేపీ... ఇప్పుడు బాలల రక్షణకు సంబంధించిన కేసులో ఎందుకు మౌనం పాటిస్తోంది..? చట్టం ముందు అందరూ సమానమే అయితే పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందన్నారు.పగలు రాత్రి కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలతో బీజేపీ ప్రభుత్వం ఆటలాడిందని, దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసిందని విమర్శించారు. పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, యువతలో నిరాశ, మహిళల భద్రతలో వైఫల్యం --– ఇవే బీజేపీ పాలనకు అసలు గుర్తులని ఎండి సలీం ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజల దృష్టి మళ్లించేందుకు అబద్ధపు రాజకీయాలు చేస్తూ అసలు సమస్యల నుంచి పారిపోవడం ఇక కుదరదన్నారు. బండి భగీరథ్పై నమోదైన పోక్సో కేసులో రాజకీయ ఒత్తిళ్లు లేకుండా నిష్పక్షపాత విచారణ జరిపించాలని,అలాగే నీట్ పేపర్ లీకేజీ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని దేశ యువతకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# శ్రీ కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టల అభివృద్ధి చేసేందుకు శాశ్వతుల కృషి చేస్తున్న :ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట మే 13 (స్కై న్యూస్);** శ్రీ. కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణస్వీకారంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, నూతనంగా ఎన్నికైన చైర్మన్ బత్తుల బాలరాజ్ కి, పాలకమండలి సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి.అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో దేవరకద్ర ఎమ్మెల్యే జ మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా ముఖ్యమంత్రి ని స్వయంగా శ్రీ కురుమూర్తి దేవస్థానానికి తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి బ్రిడ్జ్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు.అంతేకాక దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ( కాటేజెస్, కళ్యాణమండపం) అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి పలువురు దాతలను సంప్రదిస్తున్నామని అన్నారు.అదేవిధంగా స్నేహ కంపెనీ యజమాన్యంతో చర్చించి, వారితో ఆలయ మహా మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పేదల తిరుపతి గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల పనిచేస్తున్నామని అన్నారు.నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని కోరుతూ, ఈ సందర్భంగా నూతన పాలకమండలికి ఎమ్మెల్యే జియంఆర్ శు భాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఎమ్మెల్యే శ్రీ. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి చాలా మహిమ గల దేవుడని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని, దేవుడి ఆశీస్సులతో ఇక్కడికి నాలుగు సార్లు రావడం జరిగిందని, నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు

**రోడ్లను ఆక్రమించి పనులు చేస్తున్న పట్టించుకోని అధికారులు**

**ప్రమాదాలు జరుగుతే వాటికి బాధ్యులు ఎవరు ?**

**చుంచుపల్లి మే 13 (స్కై న్యూస్):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు ఊపు అందుకున్నయి అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులు ఇవేమీ మాకు తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. రోడ్లమీదనే ఇసుక పోసి పనులు నిర్వహిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అని నిలదీస్తున్న ప్రజలు. షాపింగ్ కాంప్లెక్స్ లాకు అనుమతులు లేకుండా దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. పార్కింగ్ కు స్థలం లేకుండా నిర్మాణాలు చేపడితే కట్టే షాపింగ్ లకు వాహనాలతో కొనుగోలుదారులు వచ్చినప్పుడు పార్కింగ్ స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. అసలు అనుమతులు లేని నిర్మాణాలను ఆపాలని ఏ ఒక్క అధికారి కూడా అనిపించకపోవడం దురదృష్టకరం. పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే ద్విచక్ర వాహనాలు కార్లు పెట్టుకుంటే వాటి వెనకాలే ట్రాఫిక్ వారు వచ్చి ఫోటో తీసి ఫైన్ వేయడం జరుగుతుంది. ఏదో కొందామని వచ్చి వెళ్లిన వారికి మెసేజ్ రూపంలో రాంగ్ పార్కింగ్ చలానా వస్తుంది. అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అధికారులు మాత్రం పట్టించుకోరు చలానాలు మాత్రం కొడతారు. షాపింగ్ ల ముందు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే పార్కింగ్లో చేసే పరిస్థితి కనిపిస్తుంది. అలా పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలేస్తారు ఏదేమైనా నష్టపోయేది వాహనదారులు మాత్రమే. పార్కింగ్ స్థలం లేని వాటికి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడాల్సిన అధికారులు మౌనం గా వ్యవహరిస్తుండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా



రోడ్లను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అధికారులు ఏం చేస్తారు వేచి చూడాలి.

# ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు పంపిణీ చేసిన ఎస్పీ

**నారాయణపేట మే 13: (స్కైన్యూస్)** జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ప్రజల భద్రత కోసం రహదారులపై నిరంతరం సేవలందిస్తున్న ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆరోగ్యం కూడా ముఖ్యమని పేర్కొంటూ, ఎండల సమ యంలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బయట విధులు నిర్వర్తించే పోలీసు లు, ప్రభుత్వ ఉద్యోగులు, అలాగే సాధారణ ప్రజలు కూడా ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. తగినంత నీరు తాగడం, తలకు రక్షణ కల్పించడం, అవసరమైతే చలువ కళ్లద్దాలు ఉపయో గించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా కార్లు నడ పడం, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు.ముందుగా ప్రతి పోలీస్ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.గత కొన్ని రోజు లుగా జిల్లాలో అరయవ్, అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు, వాహనదారులకు విస్తృతంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఇకపై ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించ డం ద్వారా ప్రాణాలను కాపా డుకోవచ్చని ఎస్పీ పేర్కొ న్నారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్,ఆర్ ఐ.విజయభాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో బాధితులకు న్యాయం చేయడం బాధ్యత

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**నాగర్ కర్నూలు మే 13 (స్కైన్యూస్)** బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించడమే కాకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు నుండి ఛార్జ్ షీట్ దాఖలు చేసే వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా తీసుకొని సకాలంలో బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉండడం పోలీసులు బాధ్యతగా గుర్తించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా పోలీసు అధికారులతో జిల్లాలో నేరాల నమోదు పెండింగ్ కేసులు సైబర్ క్రైమ్ కేసుల పై చర్చించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలపై మరియు మహిళా భద్రతపై నిరంతరం అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేసులను పెండింగ్



చేయకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోర్టు మానిటరింగ్ మరియు డయల్ 100 కాల్స్ సీసీ కెమెరాలు ఇనిస్టాలేషన్ అంశాలు తోపాటు నగదు రికవరీ దొంగతనం హత్య



అనుమానాస్పద మృతి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు డిఎస్పీలు బుర్రి శ్రీనివాస్ సాయి వెంకటరెడ్డి శ్రీనివాసులు సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు

# డీహైడ్రేషన్ నుంచి కాపాడటంలో దీని తర్వాతే ఏదైనా

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు తీవ్రమవుతున్న కొద్దీ మన శరీరంలోని నీటి శాతం చెమట రూపంలో వేగంగా తగ్గిపోతుంది. కేవలం నీళ్లు తాగడం మాత్రమే కాకుండా, మనం తీసుకునే ఆహారం ద్వారా కూడా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవచ్చు. వేసవి పండ్ల గురించి మాట్లాడేటప్పుడు అందరికీ మొదటగా గుర్తొచ్చేది 'పుచ్చకాయ'. దాదాపు 91 నుండి 92 శాతం నీటిని కలిగి ఉండే పుచ్చకాయ, ఎండల బారి నుండి మనల్ని రక్షించే అద్భుతమైన ఫలమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. ఎండలో తిరిగేటప్పుడు వచ్చే అలసట, తలనొప్పి వంటి సమస్యలను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. పుచ్చకాయలో ఉండే అత్యధిక నీటి శాతం మరియు ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడతాయి. ఎండ వేడి వల్ల కలిగే అలసట, మైకము వంటి లక్షణాలను ఇది తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు లైకోపిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎండ వల్ల దెబ్బతినే చర్మాన్ని రక్షించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారు కూడా దీనిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. ఇది కడుపుని నిండుగా ఉంచుతూనే శరీరాన్ని తేలికగా ఉంచుతుంది. పుచ్చకాయను ఉదయం పూట స్నాక్‌లా తీసుకోవడం లేదా పండ్ల ముక్కలతో కలిపి సలాడ్‌లా తీసుకోవడం మంచిది. ఎటువంటి చక్కెర కలపకుండా తాజాగా జ్యూస్ చేసుకుని తాగవచ్చు. దీనికి కొద్దిగా పుదీనా ఆకులు కలిపితే రుచితో పాటు చలువ కూడా చేస్తుంది. వేసవిలో వచ్చే ఇతర పండ్లైన కర్బూజ (90%), స్ట్రాబెర్రీ (91%), ఆరెంజ్ (87%) మరియు పైనాపిల్ (86%) లలో కూడా నీటి శాతం ఎక్కువే ఉన్నప్పటికీ, పుచ్చకాయ వీటన్నింటికంటే ముందంజలో ఉంది. అయితే, చాలామంది పండ్ల జాబితాలో దోసకాయను మర్చిపోతుంటారు. నిజానికి దోసకాయలో 95 నుండి 96 శాతం వరకు నీరు ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం వంటి ఖనిజాలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డీహైడ్రేషన్ బారిన పడకుండా శరీరాన్ని అద్భుతంగా కాపాడతాయి. కాబట్టి పుచ్చకాయతో పాటు దోసకాయను కూడా మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేసవి తాపాన్ని సులభంగా అధిగమించవచ్చు.

# తక్షణ శక్తికోసం ఏది తినాలి?

మన నిత్య జీవితంలో పనులు చేసుకోవడానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మన ఆహారం ద్వారా అందుతాయి. అయితే మనం తీసుకునే ఆహారం శరీరానికి ఏ సమయంలో, ఎలా శక్తిని ఇస్తుందనేది చాలా ముఖ్యం. కొన్నిసార్లు మనకు తక్షణమే ఉత్సాహం రావాల్సి ఉంటుంది. మరికొన్ని సందర్భాల్లో రోజంతా పని చేయడానికి స్థిరమైన శక్తి అవసరమవుతుంది. అటువంటి సమయాల్లో అరటిపండ్లు, ఖర్జూరాలు మనకు అద్భుతమైన ఎంపికలుగా నిలుస్తాయి. ఈ రెండూ శక్తిని అందించినప్పటికీ, వాటి పోషక విలువలలో ఉండే స్వల్ప తేడాల వల్ల వాటిని తీసుకునే సమయం వేరుగా ఉండాలి. అరటిపండ్ల విషయానికి వస్తే, వీటిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఒక మధ్యస్థ పరిమాణపు అరటిపండులో సుమారు 100 నుండి 150 కేలరీలు ఉంటాయి. వీటిలో సహజ చక్కెరలతో పాటు పిండి పదార్థాలు ఉండటం వల్ల శరీరానికి నిరంతరాయంగా, స్థిరమైన శక్తిని అందిస్తాయి. అంతేకాకుండా అరటిపండ్లలో ఉండే పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి వంటి పోషకాలు శరీర అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా కండరాల పనితీరును మెరుగుపరచడంలో పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది వ్యాయామం చేసే సమయంలో వచ్చే కండరాల తిమ్మిర్లను తగ్గించడానికి సహాయపడుతుంది. మరోవైపు ఖర్జూరాలు తక్షణ శక్తిని అందించడంలో మేటిగా నిలుస్తాయి. కేవలం 3 నుండి 4 ఖర్జూరాలలో 90 నుండి 120 కేలరీలు లభిస్తాయి. వీటిలో సహజ చక్కెరలు పుష్కలంగా ఉండటం వల్ల నీరసంగా ఉన్నప్పుడు లేదా ఉపవాసం ఉన్నప్పుడు తీసుకుంటే వెంటనే ఉత్సాహం వస్తుంది. ఖర్జూరాల్లో చక్కెరతో పాటు ఫైబర్, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారికి ఖర్జూరాలు ఒక అద్భుతమైన పోషకాహారంగా పనిచేస్తాయి. తీవ్రమైన శారీరక శ్రమ చేసేవారికి కూడా ఇవి తక్షణ ఇంధనంలా ఉపయోగపడతాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు పండ్ల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి. అరటిపండ్లు మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల ఇవి రక్తంలోని చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచవు. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు వీటిని సాధారణ పరిమాణంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు, పేగు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఖర్జూరాలకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది చక్కెర స్థాయిని వేగంగా పెంచుతుంది. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఖర్జూరాలకు దూరంగా ఉండటం మంచిది. ఒకవేళ తీసుకోవాలనుకుంటే ఒకటి లేదా రెండు మాత్రమే తీసుకోవాలి, అందులోని ఫైబర్ చక్కెర నియంత్రణకు కొంతవరకు తోడ్పడుతుంది. మన శరీర అవసరాలను బట్టి ఈ రెండింటినీ ఎంచుకోవాలి. సులభంగా చెప్పాలంటే, మీరు వెంటనే రీఛార్జ్ అవ్వాలి అనుకుంటే ఖర్జూరాలు తీసుకోవాలి. అదే మీరు వ్యాయామం చేయాలన్నా లేదా రోజంతా చురుగ్గా ఉండాలన్నా అరటిపండ్లు తీసుకోవడం ఉత్తమం. ఈ రెండింటిలోనూ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మీ దైనందిన జీవితంలో వీటిని సరైన పద్ధతిలో చేర్చుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు.





# ఖాళీ కడుపుతో నిమ్మరసంలో ఇది కలిపి తాగుతున్నారా?

నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యంగా ఉండటం ఒక సవాలుగా మారింది. ఇటువంటి పరిస్థితులలో కొన్ని చిన్న చిన్న చిట్కాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాటిలో ఒకటి, పరగడుపున నిమ్మకాయ, తేనె కలిపిన నీటిని తాగడం. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రారంభించడానికి చాలామంది ఉదయాన్నే నిమ్మరసం-తేనె నీటిని ఎంచుకుంటారు. ఇది ఒక పాతకాలపు పద్ధతి అయినప్పటికీ, దీని వల్ల కలిగే అద్భుత ప్రయోజనాల వల్ల నేటికీ ప్రాచుర్యం పొందుతోంది. కానీ, సరైన పద్ధతిలో పాటించకపోతే, దీని వల్ల కలిగే లాభనష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలపడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఒక దివ్యౌషధం లాంటిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను చంపడం ద్వారా నోటి దుర్వాసన సమస్యను తగ్గిస్తుంది. నిమ్మరసం కాలేయాన్ని శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మీ కాలేయాన్ని శుభ్రంగా ఉంచుకోవడానికి, ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగండి. ఆరోగ్య ప్రయోజనాలు: నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షించడమే కాకుండా, సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది. శరీరంలోని వ్యర్థాల, టాక్సిన్లను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. చాలా మంది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగుతారు. పరిమిత పరిమాణంలో తీసుకుంటే ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తాగడం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని జరగవచ్చునని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దానిని తీసుకునే విధానంలో కొన్ని నియమాలు పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు పరగడుపున నిమ్మరసం తాగడం వల్ల కడుపులో మంట వచ్చే అవకాశం ఉంది. వీరు అల్పాహారం చేసిన 40 నిమిషాల తర్వాత తీసుకోవడం మంచిది. భోజనానికి ముందు లేదా తిన్న వెంటనే దీనిని తాగకూడదు. అలా చేస్తే మనం తిన్న ఆహారంలోని పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించలేదు. నిమ్మరసం నీరు ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. అయితే పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తూ దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## బిజినెస్

### హ్యుందాయ్ కొత్త ప్లాన్: ఏంటో తెలుసా?




టాటా మోటార్స్, మహీంద్రా వంటి స్వదేశీ బ్రాండ్‌ల కారణంగా.. హ్యుందాయ్ తన పట్టును కోల్పోతూ, భారతీయ ప్యాసింజర్ వాహన విభాగంలో తన రెండవ స్థానం నుంచి కిందికి జారిపోతోంది. ఈ కార్ల తయారీ సంస్థ తిరిగి పుంజుకోవడానికి సన్నద్ధమవుతూ.. కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందడానికి ఒక ప్రణాళికను రూపొందించింది. కంపెనీ క్యూ4 ఆదాయాల ప్రకటన సందర్భంగా.. 2027 ఆర్థిక సంవత్సరంలో భారత మార్కెట్లో రెండు కొత్త ఎస్‌యూవీలను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు హ్యుందాయ్ ప్రకటించింది. వీటిలో టాటా పంచ్ ఈవీకి పోటీగా నిలుస్తుందని భావిస్తున్న ఇన్‌స్టర్ ఈవీ, బేయాన్ ఆధారిత క్రాస్ఓవర్ ఉండే అవకాశం ఉంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఎండీ ఢ సీఈఓ తరుణ్ గార్గ్ ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో, రెండు పూర్తిగా కొత్త నేమ్‌ప్లేట్‌లను ప్రవేశపెట్టబోతున్నారు. వాటిలో ఒకటి కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగం, మరొకటి ఐసీఈ ఎస్‌యూవీ విభాగంలో ఉండనున్నాయి. భారతదేశంలోని ప్యాసింజర్ వాహన విభాగంలో పెద్ద భాగాన్ని ఆక్రమించిన, అత్యధిక డిమాండ్ ఉన్న వాహన విభాగాలైన కాంపాక్ట్ ూఖుం, మిడ్-సైజ్ ూఖుఎలలో ఈ రెండు కొత్త మోడళ్లను ప్రవేశపెట్టనున్నారు.

### బంధన్ బ్యాంక్ విస్తరణ

**హైదరాబాద్ :** తెలంగాణలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ఒకేసారి మూడు శాఖలను ప్రారంభించింది బంధన్ బ్యాంక్. వీటిలో హైదరాబాద్‌లో రెండు శాఖలను ఆరంభించిన సంస్థ..మరొకటి మిర్యాలగూడలో నెలకొల్పింది. దీంతో తెలంగాణలో శాఖల సంఖ్య 162కి చేరుకున్నాయి. తమిళనాడులో ఐదు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో రెండు చొప్పున ప్రారంభించినట్లు బంధన్ బ్యాంక్ ఎండీ, సీఈవో పార్థ ప్రతీమ్ సేన్‌గుప్తా తెలిపారు. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో ఈ కొత్త శాఖలను ప్రారంభించినట్టు, తద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు.

# కష్టాల్లో ఉన్నాం.. ఖర్చులొద్దు

**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన రంగ సంస్థ, టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా.. వ్యయ నియంత్రణ దిశగా అడుగులేస్తున్నది. ఈ క్రమంలోనే 'సంస్థ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అనవసరపు ఖర్చుల జోలికి వెళ్లవద్దు' అని శుక్రవారం ఉద్యోగులకు యాజమాన్యం సూచించింది. అలాగే ఇప్పటికైతే ఉద్యోగాల తొలగింపులేమీ ఉండబోవని భరోసా ఇచ్చిన కంపెనీ.. కనీసం మూడు నెలలపాటైనా వార్షిక వేతనాల పెంపును వాయిదా వేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసినట్టు సమాచారం. ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్, సీఎఫ్‌వో సంజయ్ శర్మ, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ జీపీ.. టౌన్‌హాల్‌లో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. వీరంతా కూడా ఉద్యోగులకు దుబారాపై దృష్టి పెట్టండని నొక్కిచెప్పినట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఓవైపు మార్కెట్‌లో విజృంభించిన ముడి చమురు ధరలు.. విమానయాన ఇంధనాన్ని 2.5-3 రెట్లు ఖరీదెక్కించాయి. మరోవైపు అమెరికాకు అండగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుండటంతో.. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాల్లో గగనతల ఆంక్షలు వచ్చిపడ్డాయి. ఈ ప్రభావం భారతీయ విమానయాన రంగంపై స్పష్టంగా పడుతున్నది. పెరిగిన నిర్వహణ ఖర్చులు, తగ్గిన ఆదాయం ఎయిర్‌లైన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా తాజా నిర్ణయాలే ఇందుకు నిదర్శనం. నష్టాల నుంచి గట్టెక్కడానికే ఈ వ్యయ నియంత్రణ చర్యలు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, గురువారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో తాత్కాలిక సెలవులు (ఈ సెలవులకుగాను ఉద్యోగులకు కంపెనీలు జీతాలు చెల్లించవు) సహా, వ్యయ నియంత్రణకున్న అన్ని అవకాశాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఉద్యోగులతో కంపెనీ ఉన్నతవర్గాలు పైవిధంగా చెప్పుకొచ్చాయి.




**ముమ్ముందు కష్టాలే..**

పొరుగున ఉన్న పాకిస్థాన్‌తో సరిహద్దు గొడవల దృష్ట్యా ఆ దేశ గగనతలాన్ని చాలాకాలం నుంచి వినియోగించుకోలేకపోతున్న భారతీయ విమానయాన సంస్థలకు.. గత 2 నెలలకుపైగా మెజారిటీ గల్ఫ్ దేశాలకూ స్వేచ్ఛగా వెళ్లలేని దుస్థితి తలెత్తింది. పశ్చిమాసియా సంక్షోభం.. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైంది మరి. నిజానికి దేశీయ విమానయాన పరిశ్రమకు గల్ఫ్ దేశాలకు వచ్చిపోయేవారి నుంచి పెద్ద ఎత్తునే ఆదాయం వస్తుంది. అయితే అక్కడి ఉద్రిక్తతలు ఈ బిజినెస్‌కు గండికొట్టాయి. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు దిగజారుతుండటం కూడా విమానయాన సంస్థల కష్టాలను పెంచేస్తున్నది. ఆయా సిబ్బందికి, విదేశీ ఎయిర్‌పోర్టుల్లో వినియోగించుకున్న సేవలకుగాను చెల్లింపులు డాలర్లలోనే ఉంటాయి మరి. మొత్తానికి ఎయిర్ ఇండియా నిర్ణయాల నేపథ్యంలో ఇతర దేశీయ విమానయాన సంస్థలూ ఇదే దిశగా పయనించేందుకు ఆస్కారం ఉన్నది. ఇప్పటికే ఆయా కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరుత్సాహకరంగా వస్తున్నది చూస్తూనే ఉన్నాం. గత కొద్ది రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ తీవ్ర ఒడిదుడుకులకు షేర్లు లోనవుతున్నాయి. దీంతో భారతీయ విమానయాన పరిశ్రమకు ముమ్ముందు కష్టకాలమేనన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**తగ్గనున్న సర్వీసులు**

గగనతల ఆంక్షలున్న, నష్టాలు వస్తున్న మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించే లేదా నిలిపివేసే యోచనలో ఎయిర్ ఇండియా ఉన్నది. ఈ మేరకు సంస్థ సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ సంకేతాలిచ్చారు. ఈ జూన్-జూలైలో విమానాల సంఖ్య తగ్గవచ్చు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా దాదాపు 190 విమానాలను నడుపుతున్నది. వారానికి సుమారు 8వేల సర్వీసులు నడుస్తున్నాయి గత ఆర్థిక సంవత్సరం ఇంచుమించుగా 62 మిలియన్ల ప్రయాణికులను తీసుకెళ్లింది.

# బంగారం, వెండి ధరలు: వారం రోజుల్లో ఊహించని మార్పు!

బంగారం వెండి ధరలు ఎప్పుడెలా ఉంటాయో ఊహాకందకుండాపోయింది. ఈ రోజు తగ్గితే.. రేపు పెరిగిపోతున్న పరిస్థితులు వారం రోజుల్లో కళ్లకు కట్టినట్లు కనిపించాయి. ఈ కథనంలో ఏడు రోజుల్లో (మే 3 నుంచి మే 9 వరకు) పసిడి ధరలు ఎలా మారాయి. ప్రస్తుతం ఏ మార్క్ దగ్గర ఉన్నాయనే వివరాలు చూసేద్దాం. హైదరాబాద్, విజయవాడ నగర్లో మే 3న (ఆదివారం) 1,50,930 రూపాయల వద్ద ఉన్న తులం గోల్డ్ రేటు నేటికి (శనివారం) 1,52,350 రూపాయల వద్దకు చేరింది. అంటే వారం రోజుల్లో రూ.1420 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల ధర ఈ సమయంలోనే



1,38,350 రూపాయల దగ్గర నుంచి రూ.1,39,650 వద్దకు (రూ.1300 పెరిగింది) చేరింది. ఇక చెన్నై నగరంలో వారం రోజుల్లో బంగారం ధరలు భారీగానే పెరిగాయి. మే 3న రూ.152730 వద్ద ఉన్న 10 గ్రాముల గోల్డ్ రేటు..154370 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం బంగారం రేటు 1,40,000 రూపాయల దగ్గర నుంచి 141500 రూపాయల వద్దకు చేరింది. దీన్ని బట్టి చూస్తే పసిడి ధర వారం రోజుల్లో ఎంతలా పెరిగిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 1,51,230 రూపాయల వద్ద ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 1,52,500 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.1,38,500 నుంచి రూ.1,39,800 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరల మాదిరిగానే.. వెండి ధరలు కూడా అమాంతం పెరిగాయి. మే 3న రూ.2.70 లక్షల వద్ద ఉన్న కేజీ సిల్వర్ రేటు.. ఈ రోజు రూ.2.80 లక్షల వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే వెండి రేటు వారం రోజుల్లో రూ.10 వేలు పెరిగినట్లు స్పష్టమవుతోంది.

# గుజరాత్‌కు వరుసగా నాలుగో విజయం

**దంచికొట్టిన గిల్.. రషీద్ మ్యాజిక్**

**77 పరుగుల తేడాతో ఓడిన రాజస్థాన్**

**జైపూర్:** ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారిన దశలో గుజరాత్ టైటాన్స్(జీటీ) టాప్ గేరులో దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84) మెరు పు బ్యాటింగ్‌కు తోడు రషీద్ ఖాన్ (4/33) స్పిన్ మ్యాజిక్ చేయడంతో వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలిచి రెండో ప్లేస్‌కు దూసుకొచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 77 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. గిల్, సాయి సుదర్శన్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో55) ఫిఫ్టీలతో రాణించడంతో తొలుత జీటీ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. ఛేజింగ్‌లో రాయల్స్ 16.3 ఓవర్లలో152కే ఆలౌటై ఐదో ఓటమి మూటగట్టుకుంది. జడేజా (25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), వైభవ్ సూర్యవంశీ (16 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 36) పోరాడారు. హోల్డర్ (3/12) మూడు వికెట్లు తీశాడు. రషీద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**గిల్-సుదర్శన్ షో**

ఓపెనర్లు సుదర్శన్- గిల్ పవర్ ప్లేలో దంచికొట్టడంతో టైటాన్స్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆర్చర్ వేసిన తొలి ఓవర్లోనే నాలుగు వైడ్స్, నోబాల్‌తో కలుపుకుని 18 రన్స్ టైటాన్స్ ఖాతాలో చేరాయి. బ్రిజేష్ రెండో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో బాదుడుకు శ్రీకారం చుట్టిన సాయి.. ఆ వెంటనే దేశ్‌పాండేనూ అలాగే శిక్షించాడు. ఆర్చర్ ఐదో ఓవర్లో 4, 6, 4తో గిల్ సైతం జోరందుకోవడంతో పవర్ ప్లేలో జీటీ 82/0తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. 30 బంతుల్లో సాయి అర్ధ శతకం పూర్తవగా.. పదోఓవర్లో సింగిల్‌తో గిల్ కూడా ఈ




సీజన్‌లో నాలుగో హాఫ్ సెంచరీ సాధించాడు.

అయితే ఇదే ఓవర్లో సాయి.. లాంగాన్‌లో ఆర్చర్‌కు క్యాచ్ ఇవ్వడంతో 118 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్‌డౌన్‌లో వచ్చి సిక్స్, ఫోర్‌తో టచ్‌లో కనిపించిన బట్లర్ (13)ను జడేజా వెనక్కి పంపాడు. అయినా సుందర్ (37 నాటౌట్)తో కలిసి మరింత ధాటిగా ఆడేందుకు యత్నించిన గిల్.. చూడచక్కని షాట్లతో అలరించినా బ్రిజేష్ 17వ ఓవర్లో తుషార్‌కు క్యాచ్ ఇవ్వడంతో టైటాన్స్ స్పీడు తగ్గింది. ఒకదశలో 250 ప్లస్ స్కోరు చేస్తుందనుకున్న ఆ జట్టు.. ఆఖర్లో తడబడ్డా సుందర్, తెవాటియా (14 నాటౌట్) మెరుపులతో భారీ లక్ష్యాన్ని ఉంచింది.

**తిప్పేసిన రషీద్**

ఛేదనలో ఎప్పట్లాగే సూర్యవంశీ బ్యాట్‌కు పనిచెప్పడటంతో రాయల్స్ ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. ఆ సీజన్‌లో నాలుగోసారి సిక్స్‌తో ఖాతా తెరిచిన ఈ వండర్ కిడ్.. సిరాజ్, రబాడ బౌలింగ్‌లో భారీ షాట్లతో అలరించాడు. కానీ, మూడో ఓవర్లో సిరాజ్ వేసిన బౌన్సర్‌ను ఆడబోయి ఫైన్ లెగ్ వద్ద అర్షద్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే రబాడ.. స్టాండిన్ కెప్టెన్ జైస్వాల్ (3)ను ఔట్ చేయగా హెట్‌మయర్ (6) సైతం నిరాశపరిచాడు. జురెల్ (24).. సిరాజ్ ఐదో ఓవర్లో 6, 4, 6, 6తో 22 రన్స్ రాబట్టడంతో ఆ జట్టు ఛేదన దిశగా సాగుతున్నట్టే కనిపించింది. కానీ 8వ ఓవర్లో బౌలింగ్‌కు దిగిన రషీద్ మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. జురెల్‌తో పాటు హార్డ్ హిట్టర్ ఫెరీరా (4)నూ క్లీన్‌బౌల్డ్ చేసి రాయల్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. తన తర్వాతి ఓవర్లో శుభం దూబె (15)ను కూడా బౌల్డ్ చేసిన రషీద్.. ఒంటరిపోరాటం చేస్తున్న జడేజాను ఏడో వికెట్‌గా ఎల్బీ చేయడంతో రాయల్స్ ఓటమి ఖాయమైంది. హోల్డర్ మిగిలిన ముగ్గురి పని పట్టాడు.

**వండర్ కిడ్ ఏ 100 సిక్సర్లు**

టీ20 క్రికెట్‌లో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా, ఈ ఘనత సాధించిన పిన్న వయస్కుడిగా 15 ఏళ్ల సూర్యవంశీ రికార్డుకెక్కాడు. 515 బంతుల్లో అతను ఈ మార్కు అందుకొని కరణ్‌బీర్ సింగ్ (813 బంతులు) రికార్డు బ్రేక్ చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 229/4 (గిల్ 84, సుదర్శన్ 55, బ్రిజేష్ 2/47, యశ్‌రాజ్ 1/37);
రాజస్థాన్: 16.3 ఓవర్లలో152 ఆలౌట్ (జడేజా 38, సూర్యవంశీ 36, రషీద్ 4/33)

### పాక్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత జట్టు

**బ్రాడ్‌కాస్టర్ ఘోర తప్పిదంతో నవ్వుల పాలు**

**ఢాకా:** పాకిస్థాన్, బంగ్లాదేశ్ తొలి టెస్టు సందర్భంగా మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న 'ఫాక్స్ 501 హెచ్‌డీ' చానల్ ఘోర తప్పిదం చేసి నవ్వులపాలైంది. రెండో రోజు ఆట ప్రారంభమవగానే పాక్ తుది జట్టు స్థానంలో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఆటగాళ్ల పేర్లను చూపించింది. అందులో ఇంకా టెస్టు అరంగేట్రం చేయని తిలక్, శివం దూబే పేర్లు కూడా ఉండటంతో నెటిజన్లు సదరు చానెల్‌ను ఓ ఆటాడుకున్నారు. ఈ మ్యాచ్‌లో బంగా తొలి ఇన్నింగ్స్‌లో 413 పరుగులకు ఆలౌటైంది. తర్వాత పాక్ 179/1తో రెండో రోజు ముగించింది.




| | MATCHES | WKTS | AVG |
|---|---|---|---|
| ROHIT SHARMA (c) | 22 | 1 | 9.97 |
| SHUBMAN GILL | 6 | - | - |
| TILAK VARMA | 6 | 2 | 5.20 |
| SHIVAM DUBE | 22 | 10 | 9.77 |
| JITESH SHARMA | 3 | - | - |
| RINKU SINGH | 7 | 2 | 3.00 |
| AXAR PATEL | 60 | 60 | 7.42 |
| WASHINGTON SUNDAR | 47 | 44 | 6.89 |
| RAVI BISHNOI | 31 | 48 | 7.19 |
| ARSHDEEP SINGH | 53 | 83 | 8.41 |
| MUKESH KUMAR | 16 | 18 | 9.08 |

## స్పోర్ట్స్

### బరువు పెరిగి పరువు తీశావు.. పారిస్ ఒలింపిక్స్‌లో పతకం పోగొట్టావు

**సంచలన ఆరోపణలతో స్టార్ రెజ్లర్ వినేశ్‌కు రెజ్లింగ్ సమాఖ్య షోకాజ్**


**6 నెలల నోటీసు ఇవ్వలేదని ఫొగాట్ రీఎంట్రీకి మోకాలడ్డు**

**జూన్ 26 వరకు దేశీయ టోర్నీల్లో పోటీ పడకుండా నిషేధం**

**న్యూఢిల్లీ:** లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌పై ఫోకస్ పెట్టి తిరిగి మ్యాట్‌పైకి రావాలని నిర్ణయించిన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) షాకిచ్చింది. అంతర్జాతీయ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ నుంచి తిరిగి వచ్చే అథ్లెట్లు పూర్తి చేయాల్సిన ఆరు నెలల నోటీసు గడువును



పాటించనందున జూన్ 26 వరకు ఆమెను దేశీయ పోటీల్లో పాల్గొనకుండా అనర్హురాలిగా ప్రకటించింది. అంతేకాకుండా క్రమశిక్షణా రాహిత్యం, డోపింగ్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణల కింద ఆమెకు 15 పేజీల షోకాజ్ నోటీసు జారీ చేసింది. దాంతో యూపీలోని గొండాలో ఆదివారం మొదలయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో ఆడే అవకాశాన్ని ఫొగాట్ కోల్పోయింది. ఇక, వినేశ్‌కు ఇచ్చిన నోటీసులో డబ్ల్యూఎఫ్ఐ సంచలన ఆరోపణలు చేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురై భారత రెజ్లింగ్ ప్రతిష్ఠకు వినేశ్ నష్టం కలిగించిందని ఆరోపించింది. ఆ మెగా ఈవెంట్‌లో భారత్ గెలవాల్సిన పతకం ఆమె నిర్లక్ష్యం కారణంగా కోల్పోయిందని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా 2024 మార్చిలో నిర్వహించిన ట్రయల్స్‌లో ఒకేసారి రెండు వెయిట్ కేటగిరీల్లో పోటీ పడటం, రెండు సార్లు డోపింగ్ పరీక్షలకు అందుబాటులో లేకపోవడం (2024 సెప్టెంబర్ 25, 2025 డిసెంబర్ 18) వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. గతంలో బరువు నిర్వహణలో విఫలమైన ఇతర రెజ్లర్లపై కూడా తాము చర్యలు తీసుకున్నామని, వినేశ్ విషయంలోనూ నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోమని డబ్ల్యూఎఫ్ఐ స్పష్టం చేసింది. వినేశ్ 2024 డిసెంబర్ 14న తాను ఆగస్టు 2025 వరకు విరామంలో ఉంటానని తెలిపినప్పటికీ, నిబంధనల ప్రకారం రీఎంట్రీకి కనీసం ఆరు నెలల ముందుగా అధికారికంగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వినేశ్‌కు 14 రోజుల సమయం ఇచ్చింది. కాగా, షోకాజ్ నోటీసుపై పోరాటం చేస్తానని వినేశ్ సోషల్ మీడియా పోస్టులో తెలిపింది.



## రౌడీ గుండెలపై కాలు పెట్టిన కీర్తి సురేశ్.. విజయ్ బర్త్‌డే పోస్టర్!


విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమాల్లో రౌడీ జనార్దన్ కూడా ఒకటి. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్, గ్లింప్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. విజయ్ బర్త్‌డే సందర్భంగా నేడు(మే 9) మరో కొత్త పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో రిలీజ్ చేసిన పోస్టర్‌లో సీరియస్ లుక్‌లో కనిపించిన విజయ్.. కొత్త పోస్టర్ లవ్లీగా కనిపించాడు. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. అందులో విజయ్ వర్షంలో తడుస్తూ, చేతిలో తుపాకీ పట్టుకొని కూర్చొని ఉండగా.. అతని గుండెలపై ఒక అమ్మాయి కాలు పెట్టినట్లు ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తున్నారు. తొలిసారి తూర్పుగోదావరి యాసలో విజయ్ మాట్లాడబోతున్నాడు. 80వ దశకం నేపథ్యంలో కథనం సాగుతుంది. ఈ ఏడాది చివరిలో ఈ చిత్రాన్ని విడుదల చేసే అవకాశం ఉంది.

## ఫుల్ స్వింగ్‌లో రవితేజ 'ఇరుముడి'.. షూటింగ్ చివరి దశకు చేరిన మాస్ మహారాజ మూవీ!




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## సత్యదేవ్ 'రావు బహదూర్' విడుదల వాయిదా.. కొత్త డేట్ ఫిక్స్!




వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.



## మంచులో మెరిసిన సమంత.. గ్లామర్‌తో పాటు తన ఆలోచనలతోనూ ఆకట్టుకున్న టాలీవుడ్ క్వీన్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు మరోసారి తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. ప్రముఖ మ్యాగజైన్ "ది నాడ్" మే 2026 ఎడిషన్ కోసం సమంత చేసిన లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గ్లామర్, ఎలిగెన్స్, స్టైల్ అన్నీ కలిసిన ఈ ఫోటోషూట్‌లో సమంత పూర్తిగా కొత్త అవతారంలో కనిపించి అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఈ షూట్‌లో సమంత ధరించిన ప్రతి అవుట్‌ఫిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా డీప్ నెక్ డిజైన్‌తో ఉన్న మెటాలిక్ మెష్ గౌన్‌లో ఆమె లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. మంచు నేపథ్యంతో చేసిన ఈ ఫోటోషూట్‌లో సమంత ఒక దేవకన్యలా కనిపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. డ్రెస్‌కు జత చేసిన అద్దాల టాసెల్స్, స్టైలిష్ మేకోవర్ మొత్తం షూట్‌కు ఒక డ్రామాటిక్ టచ్ ఇచ్చాయి. ఇక మరో లుక్‌లో ఐవరీ కలర్ ముత్యాల డ్రెస్‌లో సమంత మరింత గ్రేస్‌ఫుల్‌గా మెరిసిపోయారు. ప్రత్యేకంగా చేత్తో కుట్టిన ముత్యాలతో డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌కు బుల్గారీ జ్యువెలరీ, రెనే కావిల్లా ఫుట్‌వేర్ జత కావడంతో ఆమె లుక్ మరింత రిచ్‌గా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ "సామ్ అంటే స్టైల్‌కు మరో పేరు" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ ఫోటోషూట్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాలేదు. ఈ సందర్భంగా సమంత చేసిన వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా మారాయి. "ఈ సినిమాలో హీరో ఎవరు?" అని అడిగితే.. "నేను ఇకపై అలాంటి సినిమాలు చేయడం లేదు" అంటూ సమంత కూల్‌గా సమాధానం ఇచ్చారు. తాను ఎంచుకునే సినిమాల్లో కథే అసలైన హీరో అని, నటుల కంటే కథకు ప్రాధాన్యత ఎక్కువగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మహిళల భావోద్వేగాలు, ఆలోచనలకు ప్రతిబింబంగా ఉండే పాత్రలనే ఇప్పుడు ఎంపిక చేసుకుంటున్నానని సమంత వెల్లడించారు. సినిమా ప్రపంచంలో మార్పు రావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందేనని ఆమె అభిప్రాయపడ్డారు. సమంత మాటలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## 'పని రాక్షసుడు' నాని.. 'ప్యారడైజ్' కోసం నేచురల్ స్టార్ పడుతున్న కష్టం ఇదే!

నాని.. ఈ పేరు ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒక బ్రాండ్‌గా మారిపోయింది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన, తన టాలెంట్, కష్టంతో నేచురల్ స్టార్ స్థాయికి ఎదిగారు. ప్రతి పాత్ర కోసం పూర్తిస్థాయిలో సిద్ధమయ్యే నాని డెడికేషన్ గురించి ఇండస్ట్రీలో ప్రత్యేకంగా మాట్లాడుకుంటుంటారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న అవైటెడ్ మూవీ ప్యారడైజ్ కోసం నాని పడుతున్న కష్టం గురించి ఆయన జిమ్ ట్రైనర్ విశ్వ భరత్ వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న విశ్వ భరత్.. నానితో తన ప్రయాణం ఎలా మొదలైందో చెప్పుకొచ్చాడు. హిట్ 2 సమయంలో నానితో పని చేయడం ప్రారంభించానని, అప్పటి నుంచి ఆయన డెడికేషన్‌ను దగ్గరగా చూస్తున్నానని వెల్లడించాడు. "నాని అన్న పని విషయంలో నిజంగానే రాక్షసుడు. సోషల్ మీడియాలో కొంతమంది ఆయనపై నెగెటివ్ కామెంట్లు చేస్తుంటే నాకు కోపం వస్తుంది. ఎందుకంటే ఆయన ఎంత కష్టపడతారో నేను దగ్గరగా చూస్తున్నాను" అని విశ్వ పేర్కొన్నాడు. ప్రస్తుతం 'ప్యారడైజ్' షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో సాగుతోందని, ఆ సినిమా కోసం నాని తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంటున్నారని తెలిపాడు. "ఉదయం 5 గంటలకు లేచి, 6 గంటలకే సెట్స్‌లో ఉంటారు. సాయంత్రం 7 గంటల వరకు యాక్షన్ సీన్లు చేస్తూనే ఉంటారు. రోప్స్ కట్టుకుని చేసే యాక్షన్ సీక్వెన్స్‌ల వల్ల బాగా అలసిపోతారు. అయినా అక్కడితో ఆగరు" అని విశ్వ చెప్పాడు. షూటింగ్ ముగిసిన తర్వాత కూడా నాని విశ్రాంతి తీసుకోకుండా వర్కౌట్ కొనసాగిస్తారని వెల్లడించాడు. సాయంత్రం ఆయన అసిస్టెంట్ నుంచి నాకు కాల్ వస్తుంది. నాని అన్న 40 నిమిషాలు ఇంట్లో ఉంటారు.. వర్కౌట్ చేస్తారు అని చెప్తారు. అప్పటికే ఉదయం నుంచి షూటింగ్‌లో అలసిపోయి ఉన్నా, మరో 45 నిమిషాలు కచ్చితంగా జిమ్ చేస్తారు. ఇవాళ వదిలేద్దాం అని ఎప్పుడూ అనరు అంటూ నాని క్రమశిక్షణను ప్రశంసించాడు. నాని తన పాత్రల కోసం ఎంతగా కష్టపడతారో చెప్పేందుకు విశ్వ మరో ఉదాహరణ కూడా ఇచ్చాడు. జెర్సీ సినిమా కోసం నాని ప్రత్యేకంగా క్రికెట్ శిక్షణ తీసుకున్నారని గుర్తుచేశాడు. "ఆ సినిమాలో అర్జున్ పాత్ర కోసం ఆయన పూర్తిగా క్రికెటర్‌లా మారిపోయారు. ఆయన ఆట చూసి మాజీ భారత క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా మెచ్చుకున్నారు. 'నువ్వు నిజంగానే ప్రొఫెషనల్ క్రికెటర్‌లా ఆడావు' అని చెప్పారట" అని విశ్వ వెల్లడించాడు. ఇప్పుడు 'ప్యారడైజ్'లో జడల్ పాత్ర కోసం కూడా అదే స్థాయిలో కష్టపడుతున్నారని చెప్పాడు. విశ్వ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాని అభిమానులు "ఇంత డెడికేషన్ ఉన్న హీరోకే విజయాలు వస్తాయి , నేచురల్ స్టార్ అంటే ఇదే" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

